

10లో

నక్సలిజంపై పోరులో..
నేడు ల్యాండ్ మార్క్‌డే..
కేంద్ర హోంమంత్రి అమిత్‌షా..

మావోయిస్టు మరో అగ్రనేత ఆశన్నతో పాటు 170 మంది మావోయిస్టులు చత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి ముందు లొంగుపాటు..?




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 17 అక్టోబర్ 2025 | 16 పేజీలు


# అంజన్న భక్తులకు భద్రత ఎక్కడ?



మృతి చెందిన భక్తురాలు (ఫైల్)



కొండగట్టులో కరెంట్ షాక్ వచ్చిన ఇనుప జాలి

## కొండగట్టు అంజన్న ఆలయంలో అపశృతి

## కరెంట్ షాక్‌తో భక్తురాలు మృతి

## ఆలయ అధికారులపై పోలీసులకు ఫిర్యాదు

మల్యాల (జగిత్యాల జిల్లా) : తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు దర్శనానికి వచ్చిన ఓ భక్తురాలు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి, గురువారం ఉదయం జరిగిన ఈ సంఘటన కలకలం రేపగా ఆలయంలో భక్తుల ప్రాణాలంటే లెక్క లేవా అని విమర్శలు వెలుగుతున్నాయి.. ఈ సంఘటనకు ఆలయ అధికారుల నిరక్ష్యమ్మేనని భక్తురాలి కుటుంబీకులు మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు,

2లో

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఈనెల 24 లోపు జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ సమస్య పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



## భక్తులకు రాజన్న దర్శనం నిరంతరంగా కొనసాగాలి

ప్రచార రథంపై దేవుడి దర్శనం ఎలా కల్పిస్తారు
రాజన్న ఆలయం పురాతన ఆలయం...
రాతి కట్టడాలే నిర్మించాలి...
5 వేలకు పైగా చిరు వ్యాపారస్తులున్నారు..
వారి జీవనోపాధి ఎట్లా..?
ఆలయ ఉద్యోగులకు జీతభత్యాలు ఎలా చెల్లిస్తారు..
ముందుగా భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పించడం పై దృష్టి సారించండి

2లో




2లో

## మెటాఫండ్ కేసులో ప్రధాన నిందితుని అరెస్ట్

### 30 తులాల బంగారం ఆస్తి పత్రాలు మొబైల్ ఫోన్‌లు, కారు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: మెటా ఫండ్ పేరుతో కోట్లు కొల్లగొట్టి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితుని కమిషనరేట్ కేంద్రంలో సిపి గౌస్ ఆలం మీడియా ముందు హాజరు పరిచే వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ మల్కాజ్గిరి కి చెందిన వరాల లోకేశ్వరరావు సాఫ్ట్వేర్ అప్లికేషన్ల తయారీలో నైపుణ్యం సాధించాడు.

## పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టారు



2లో

### రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను పూర్తిగా కొల్లగొట్టారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.

# అంజన్న భక్తులకు భద్రత ఎక్కడ?


## కొండగట్టు అంజన్న ఆలయంలో అపశృతి

## కరెంట్ షాక్‌తో భక్తురాలు మృతి

## ఆలయ అధికారులపై పోలీసులకు ఫిర్యాదు

**మల్యాల (జగిత్యాల జిల్లా)**

తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం కు దర్శనానికి వచ్చిన ఓ భక్తురాలు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి, గురువారం ఉదయం జరిగిన ఈ సంఘటన కలకలం రేపగా ఆలయంలో భక్తుల ప్రాణాలంటే లెక్క లేవా అని విమర్శలు వెలుగుతున్నాయి,, ఈ సంఘటనకు ఆలయ అధికారుల నిరక్ష్యమ్లేనని భక్తురాలి కుటుంబీకులు మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు, వివరాలలోకి వెళ్తే,, గోదావరిఖనికి చెందిన వెనగంటి సత్యనారాయణ (54) తన తల్లి రాజేశ్వరి (84) భార్య సరిత కుటుంబ సభ్యులతో కలిసి నిన్న వేములవాడ ఆలయంలో దర్శనం చేసుకుని గురువారం ఉదయం 6:30 కు కొండగట్టు అంజన్న ఆలయానికి దర్శనానికి చేరుకున్నారు, ఉదయం 7 గంటల ప్రాంతంలో రాజేశ్వరి కోడలు సరితలు కలిసి కాల కృత్యాలు తీర్చుకునేందుకు కొండపైన గల కోనేరు పక్కనే ఉన్న టాయిలెట్స్ కి దగ్గరికి వెళ్లగా, టాయిలెట్స్ గోడకు అనుకొని ఉన్న ఇనుప జాలిని ముట్టుకోగానే రాజేశ్వరి తో పాటు సరితలకు కరెంట్ షాక్ తగలడం తో వృద్ధురాలైన రాజేశ్వరి అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయిందని , సరితకు కొద్దిగా షాక్ రాగానే వారిని గమనించిన అక్కడి భక్తులు వెంటనే కుటుంబీకులకు సమాచారం చేరవేయగా వెంటనే వారిద్దరిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే రాజేశ్వరి చనిపోయిందని వెల్లడించారు, అయితే టాయిలెట్స్ పక్కనే గోడకు ఉన్న ఇనుప జాలికి కరెంటు రావడం షాక్ తో మృతి చెందిన సంఘటన తీవ్ర విమర్శలు వెలుగుతున్నాయి, నిత్యం వేల సంఖ్యలో భక్తులు వచ్చే ఆలయంలో భద్రత కరువైందని, ఇటువంటి దుర్ఘటన జరగడం పట్ల ఆలయ అధికారుల నిరక్ష్యమ్లేనని పలువురు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇనుప



కొండగట్టులో కరెంట్ షాక్ వచ్చిన ఇనుప జాలి, మృతి చెందిన భక్తురాలు (ఫైల్)

జాలికి కరెంటు షాక్ రావడం ఒకరోజు ముందు ఇదే స్థలం వద్ద వానరం కూడా కరెంట్ షాక్‌తో మృతి చెందిందని , మరుసటి రోజే భక్తురాలు కరెంటు షాక్ తో మృతి చెందిందని, ఆలయ అధికారులు గుర్తించకపోవడం, కనీసం అక్కడ ప్రమాదకరమని బోర్డులు సైతం అమర్చకపోవడం, అన్నిటికి మించి విద్యుత్ లైన్ల పై పర్యవేక్షణ పట్ల నిరక్ష్యంగా వ్యవహరించడం పై స్థానికులతో పాటు భక్తులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, అయితే ఇక్కడ కోతుల బెడద ఎక్కువ ఉండడంతో ఎప్పుడు ఎక్కడ లైన్లు తెగిపోతున్నాయో తెలియని అయోమయ స్థితి కూడా ఇ న్దుకు తోడైంది, అయితే సంఘటన జరిగిన వెంటనే కనీసం ఆలయంలో అందుబాటులో ప్రాథమిక చికిత్స కూడా లేకపోవడం భక్తుల ప్రాణాల పట్ల కనీసం మానవత్వం లేకుండా పోయిందని భక్తులు వాపోతు న్నారు, ఎన్నో కోరికలు, మొక్కులు తీర్చుకునేందుకు ఎంతో దూరం నుండి వచ్చిన భక్తురాలు మరి కొన్ని గంటల్లో దర్శనం చేసుకుని ఇంటికి చేరుకునే సమయంలోనే ఈ దుర్ఘటనలో మృతి చెందడం విషాదం నెలకొంది, ఇదిలా ఉండగా కొండగట్టు ఆలయంలో పాలన గాడి తప్పిందని, రిటైర్డ్ అయిన ఏఈఓ స్థానంలో ఇంతవరకు ఎవరిని నియమించకపోవడం, ఏఈ , స్థానం ఖాళీగానే ఉండ డంతో పర్యవేక్షణ లోపంతో అధికారుల నిరక్ష్యానికి భక్తులు బలవుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు, కాగా ఈ విషాద సంఘటనపై కొండగట్టులో తన తల్లి రాజేశ్వరి కరెంటు షాక్ తో చనిపోవుటకు కొండగట్టు ఆలయ ఈవో తో పాటు సంబంధిత అధికారుల నిరక్ష్యమ్లే ముఖ్య కారణం అని మృతురాలి పెద్ద కొడుకు సత్యనారాయణ ఫిర్యాదు చేశాడని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## అభివృద్ధి పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

**ఈనెల 24 లోపు జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ సమస్య పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంథని ప్రభాతవార్త:** అభివృద్ధి పనులను పూర్తి చేయడం పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పాత పాల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో మహిళ కుట్టు మిషన్ శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రం కుట్టు సెంటర్ ను కలెక్టర్ ప్రారంభించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, సంగీత కళాశాల, డే కేర్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలో చేపట్టిన అంతర్గత సి.సి రోడ్లు, డ్రైయిన్లు , స్ట్రీట్ లైట్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పాల కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో మహిళ కుట్టు మిషన్ శిక్షణ కుట్టు మిషన్, శిక్షణ కేంద్రం ద్వారా ప్రసక్తి మహిళా సంఘాల్లోని ఆసక్తి గల మహిళలకు కుట్టు మిషన్ లో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఏకరూప దుస్తులు ఆర్డర్ ను ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తుం దని కలెక్టర్ తెలిపారు. టైలరింగ్ లో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే చాలా సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మంథని పట్టణ ప్రవేశ మార్గాల వద్ద ఆర్చ్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. వయో వృద్ధులకు అనుకూలంగా ఉండే విధంగా డే కేర్ సెంటర్ ఏర్పాటు పనులను వారం రోజులలో పూర్తి చేయాలని, అక్కడ ఆధునిక సదుపా యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్.హెచ్. 163జి మంచిర్యా ల వరంగల్ నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి సంబం ధించి మన జిల్లాలో భూ బదలాయింపు చివరి దశకు చేరుకుందని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ పనులకు అక్కడక్కడ మిస్సింగ్ పరిహారం కోసం భూ సేకరణ బాధితులు పనులు అడ్డగిస్తున్నారని తెలుసుకున్నా కలెక్టర్ పెండింగ్ మిస్సింగ్ స్ట్రక్చర్ పరిహారం సమస్యను అక్టోబర్ 24 లోపు పరిష్కరించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 30 లోపు మంథని, ముత్తారం, రామగిరి, మండ లాల పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన గ్రావెల్ పని పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీలను ఆదేశిం చారు. కలెక్టర్ వెంట ఆర్.డి. ఓ .సురేష్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్, పి.డి. ఎన్.హెచ్ కీర్తి భరద్వాజ, మెగా ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు రాజన్న దర్శనం

# నిరంతరంగా కొనసాగాలి

*ప్రచార రథంపై దేవుడి దర్శనం ఎలా కల్పిస్తారు*

*రాజన్న ఆలయం పురాతన ఆలయం...*

*రాతి కట్టడాలే నిర్మించాలి...*

***5 వేలకు పైగా చిరు వ్యాపారస్తులున్నారు వారి జీవనోపాధి ఎట్లా..?***

*ఆలయ ఉద్యోగులకు జీతభత్యాలు ఎలా చెల్లిస్తారు..*

*ముందుగా భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పించడం పై దృష్టి సారించండి*

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం నిరంతరంగా కొనసాగాలని, వచ్చే సమ్మక్క సారక్క, మహాశివరాత్రి జాతర వరకు ఆలయాన్ని మూసి వేయకుండా భక్తులకు దర్శనం కల్పించి వారి మనోభావాలను కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు .. అన్నారు. గురువారం వేములవాడ లోని ఆయన నివాసంలో .. మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న భక్తులకు దర్శనం నిరంతరంగా కొనసాగించాలని, రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నామని ప్రకటనలు ఇస్తూ భక్తులను గందరగోళానికి గురవుతున్నారు అన్నారు. ఎల్ ఈ డి స్క్రీన్ లో రాజన్న దర్శనాన్ని కల్పిస్తామని, ప్రచార రథంపై దేవుడిని చూపిస్తామని చెబుతున్నారు.. ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా.. అర్థం కావడంలేదని భక్తులకైనా స్పష్టత ఇవ్వాలని అన్నారు. రాజన్న ఆలయాన్ని నమ్ముకుని 5వేలకు పైగా చిరు వ్యాపారస్తులు ఉన్నారని, వారి జీవనోపాధి ఏంటని ఆ ఒక్కసారైనా ఆలోచించారా... ఒక్కొక్క దుకాణ యజమాని అప్పులు చేసి మరి షాపులకు అద్దెలు కడుతూ జీవనం సాగిస్తున్నారు. రాజన్న ఆలయం బందుతో వారి పై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్నారు.



రాజన్న ఆలయంలో సిమెంటు కాంక్రీట్ కట్టడాలు ఏంటని, రాతి కట్టడాలు మాత్రమే నిర్మించాలన్నారు. అలాగే ఆనాడు సీఎం కేసీఆర్ యాదాద్రిని నల్లరాతి కట్టడాలతో ఎంతో అద్భుతంగా నిర్మించారని, రాజన్న ఆలయం 24 గుంటల్లో ఉంటే ఆనాడు భూసేకరణ చేసి 33ఎకరాలతో ఆలయాన్ని విస్తరణ చేసి, భూసేకరణలో భాగంగా ఒక్కొక్కరికి సుమారు ఎకరానికి 93 లక్షల చొప్పున భూ పరిహారం కూడా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి ఎంత ఖర్చవుతుందో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టత ఎందుకు ఇవ్వడంలేదని వారు ప్రశ్నించారు. మీరు అభివృద్ధి చేయాలంటే ముందుగా భక్తులకు కావాల్సిన క్యూ కాంప్లెక్స్ కట్టండి.. అలాగే అన్నదాన సత్రాలు కట్టండి... రాజన్న గర్భాలయంలో మండపాలని చెబుతూ.. 60 నుంచి 70 పిల్లర్లు తీస్తామని చెబుతూ.. ఆలయాన్ని మూసివేస్తామంటే ఎవరు ఊరుకోరు.. రాజన్నలయం చెరువు కట్టపై నిర్మించి ఉంది. మీరు పెద్ద పెద్ద మెషిన్లతో పిల్లర్ల కోసం గుంతలు తీస్తే ఆలయానికి పగుళ్లు వస్తే బాధ్యత మీరు వహిస్తారా చెప్పండి అని ప్రశ్నించారు. రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తే ఇప్పటివరకు పూర్తి చేస్తారు.. కాలపరిమితి ఎంత... ఎన్ని డబ్బులు వెచ్చిస్తున్నారో పూర్తిగా ఒక డిపిఆర్ ను విడుదల చేసి భక్తులకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జాతరలను దృష్టిలో పెట్టుకొని రాజన్న భక్తులకు దర్శనం కల్పించి... మూడు నెలల తర్వాతనే మీరు అభివృద్ధి. చేయాలన్నారు.

## పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టారు

**రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్.**

**ధర్మపురి, ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను పూర్తిగా కొల్లగొట్టారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్ మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కూడా పూర్తి కాలేదని,అలాంటిది అభివృద్ధి విషయంలో బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.బాకీ కార్డుల పేరుతో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బారాస నాయకులు తమ పదేళ్ల పాలనలో తమ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను ఎంతవరకు నెరవేర్చారని, అవసరమైతే ఈ విషయంలో బారాస నాయకులతో తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. గత ప్రభుత్వంలో ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, దళితులకు మూడెకరాల భూమి తదితర హామీలు ఇచ్చి వాటిలో ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానని అన్నారు.ధర్మపురిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుతోపాటు బస్సు డిపో, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం పలుసార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. త్వరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వం నుండి జీవో జారీ అవుతుందని హామీ ఇచ్చారు. ధర్మపురి మండలంని నేరెళ్ల గ్రామంలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా పనులు ప్రారంభమవుతా యని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పేదలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ తదితర హామీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ధరణిని అడ్డుపెట్టుకొని నిరుపేదల భూములను లాక్కొని, భూస్వాములకు కట్టబెట్టేలా చట్టాన్ని తయారు చేశారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, నిశాంత్ రెడ్డి, జక్కు రవీందర్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్ మణ్, సంగ నర్సింహులు, అప్పం తిరుపతి, గుడ్ల రవి, చిటన్నోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెటాఫండ్ కేసులో ప్రధాన నిందితుని అరెస్ట్

**30 తులాల బంగారం ఆస్తి పత్రాలు మొబైల్ ఫోన్ లు,కారు స్వాధీనం**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** మెటా ఫండ్ పేరుతో కోట్లు కొల్లగొట్టి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితుని కమిషనరేట్ కేంద్రంలో సిపి గౌస్ ఆలం మీడియా ముందు హాజరు పరిచే వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ మల్కాజ్గిరి కి చెందిన వరాల లోకేశ్వరరావు సాఫ్ట్వేర్ అప్లికేషన్ల తయారీలో నైపుణ్యం సాధించాడు. దానితో సులభంగా డబ్బు సంపాదించాలని అనే నకిలీ యాప్ ను సృష్టించి అధిక లాభాల ఆశ చూపి బ్రోకర్ లను నియమించుకొని సుమారు 30 నుండి 40 కోట్ల వరకు వసూలు చేశాడు. 90 వేల పెట్టుబడికి 1000 కాయిన్ లు ఇస్తామని నెల రోజుల్లో మూడు రెట్ల లాభంతో అమ్ముకోవచ్చని నమ్మించి పెట్టుబడి పెట్టిన వారిని టూర్లకు తీసుకువెళ్లి ప్రలోభాలకు గురిచేశాడు. లోకేశ్వరరావు అతని ఏజెంట్లను నమ్మి ప్రజలు పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టారు. డబ్బు సేకరణ పూర్తయిన తర్వాత యాప్ను తొలగించి అడ్రస్లు మార్చడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదులు చేశారు. వీటిపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్ బూర శ్రీధర్ దాసరి రాజు దాసరి రమేష్ కట్ల సతీష్ లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కేసు దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడైన లోకేశ్వరరావును బుధవారం రాత్రి నలుగునూర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్దనుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తి పత్రాలు 30 తులాల బంగారం మొబైల్ ఫోన్లు ట్యాబ్లు ఒక బీఎండబ్ల్యూ కారు స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించనున్నట్లు సిపి గౌస్ ఆలం తెలిపారు.

# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పాడి రైతులు, పశువుల కాపర్లు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ మండల పశు సంక్షేమ విశేషాల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,లి ప్రభుత్వం తరఫున పశు సంక్షేమం, పాడి రైతులకు అమలు చేస్తున్న కృత్రిమ గర్భధారణ సేవలు, గొర్రెల కాపరులకు అందుతున్న టీకాలు, నట్టల నివారణ చర్యల గురించి వివరించారు. మెగా క్యాంప్ నందు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం, చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, వాటి నివారణ, పశువుల ఆరోగ్య సమస్యలు, నివారణ, నట్టల నివారణ చేపట్టడం జరుగుతుందని అవసరమైన పశువుల కాపరులు, పాడి రైతులు వినియోగించుకోవాలని



ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్, అసిస్టెంట్ సంచాలకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వేణుగోపాల రావు, తెలంగాణ పశువు గణన అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి, వెటర్నరీ సర్జన్ లు డాక్టర్ అఖిల్ రాజు ,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ సురేష్ ,డాక్టర్ రవి, వెటర్నరీ అసిస్టెంట్లు, పెద్దపల్లి మండల గోపాల మిత్రులు చంద్రయ్య, శ్రీనివాస్ రవీందర్ ,మనోహర్ ,లక్ష్ మణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిపి నిద్రమాత్రలతో హత్య

### -అనుమానం రాకుండా కట్టుకథ

### -కట్టుకున్న భార్యే హంతకురాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కాదేది కవితకు అనర్హం అని కవులు చెప్పారో లేదో తెలియదు కానీ హత్య చేసేందుకు మాత్రం ఏదైనా సరే అన్నట్లుగా తయారయ్యింది.కట్టుకున్న భర్తను కడతార్చేందుకు ఏకంగా బీపీ నిద్రమాత్రలు ఇచ్చి కడతేర్చిందో ఒక ప్రబుద్ధురాలు.కట్టుకున్న వాడిని కాదనిమరొకరితో సంబంధం పెట్టుకొని తనలాంటి వాళ్ళతో చేతులు కలిపి కడతేర్చిన ఘటన పోలీసుల దర్యాప్తు లో వెల్లడయ్యింది. నిందితులంతా పట్టుబడడంతో ఆలస్యంగా వెలుగు చూసిన ఈ హత్య కేసు ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హత్యలో పాలుపంచుకున్న ఆరుగురు నిందితులను కమిషనరేట్ కేంద్రంలో మీడియా ముందు హాజరు పరిచి సిపి గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు. సప్తగిరి కాలనీకి చెందిన కత్తి సురేష్ 36 ప్రైవేట్ డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. సురేష్ భార్య మోనిక 29 లు 2015లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. కుటుంబ జీవితం పట్ల సంతృప్తిగా లేని మోనిక అజయ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగించింది. అజయ్ చూసిన మేరకు భర్త సురేష్ ను అడ్డు తొలగించుకోవాలని భావించి తన స్నేహితురాలైన శ్రీజ తో విషయాన్ని చర్చించింది. శివ కృష్ణ అనే మెడికల్ షాప్ యజమాని మరో స్నేహితురాలైన వేముల రాధా ఆమె భర్త దేవదాస్ లు కలిసి హత్యకు రచన చేశారు. ఎవరికి అనుమానం రాకుండా వయాగ్రా బిపి మాత్రలు ఉపయోగించి అంతమొందిస్తే




నేరం ఎవరి మీదికి రాదని పథకం రచించారు. ఈ క్రమంలో మోనిక వంటలో మాత్రలు కలిపి సురేష్ ను ఎంతమందించేందుకు ప్రయత్నించగా వాసన గుర్తించి తినకపోవడంతో విఫలమైంది. మరోసారి ఇలా కాకుండా ఉండేందుకు గత నెల 17న సురేష్ మద్యం సేవిస్తున్న సమయంలో అనుమానం రాకుండా మాత్రలను పొడిచేసి మధ్యలో కలిపింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన సురేష్ను తన చీరతో కిటికీ వరి బిగించి మృతి చెందినట్లు గుర్తించి ఎవరికి అనుమానం రాకుండా సురేష్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి స్పృహ కోల్పోయాడని తప్పుదోవ పట్టించండి. మోనిక వ్యూహరచన తెలవని సురేష్ తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే సురేష్ మరణం పై కొంత అనుమానాలు ఉండడంతో లోతుగా దర్యాప్తు జరిపిన పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో సురేష్ ను అతని భార్య మోనిక మరో ఐదుగురితో కలిసి అంతం అందించినట్లు గుర్తించి శాస్త్రీయ ఆధారాలు సేకరించి హత్య కేసుగా నిర్ధారించారు. అనంతరం నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు. కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి ఆధ్వర్యంలో టోటల్ ఇన్స్పెక్టర్ సుజన్ రెడ్డి సిబ్బంది కేసును పరిశోధించి నిందితులను అరెస్టు చేయడం పై సిపి ప్రత్యేకంగా అభినందించారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**-హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించారని మృతురాలి తల్లి పిర్యాదు.**
**-ప్రేమ వివాహం చేసుకున్న సంవత్సరానికే యువతి మృతి**
**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ రాములు**

మెట్పల్లి,ప్రభాతవార్త:




మెట్పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామంలో ఎర్ర(ఎక్కల్ దేవి)మాధురి(22)అనే వివాహిత ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకోగా,తన కూతురిది ఆత్మహత్య కాదని భర్త,అత్త మామ లు హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించారని మృతురాలి తల్లి ఎర్ర లావణ్య పోలీసులకు పిర్యాదు చేసింది.వివరాల్లోకి వెళితే పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర(ఎక్కల్ దేవి)మాధురి అదే గ్రామానికి చెందిన ఎక్కల్ దేవి రవి అనే వ్యక్తిని గత సంవత్సరం ప్రేమించి ప్రేమ వివాహం చేసుకోగా..వివాహం జరిగిన కొద్ది రోజుల నుండే మాధురిని తన భర్త రవి,అత్త సత్తమ్మ,మామ రాజం, ఆడబిడ్డ రవళి(రాఘవపేట)ల చేత వేధింపులకు గురైనట్లు మృతురాలి కుటుంబ సభ్యుల ఆరోపణలు ఉన్నాయి.కాగా బుధవారం రాత్రి సుమారు 10 గంటల తర్వాత మాధురి అత్తింట్లో ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గుర్తించగా..తన కుమార్తె మృతి పట్ల ఆమె భర్త ఎక్కాల్దేవి రవి,మామ రాజం,అత్త సత్తమ్మ,ఆడబిడ్డ రవళిలపై అనుమానం ఉన్నదని ఇట్టి సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలి తల్లి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి,సరైన మరణ కారణం తెలుసుకోవడానికి మెట్పల్లి తహసీల్దార్ నీత సమక్షంలో శవ పంచనామా నిర్వహించి,మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన డాక్టర్ల బృందంతో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని మృతురాలి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్.ఐ3 గంగాధర్ తెలిపారు.కాగా మెట్లచిట్టాపూర్ గ్రామంలో సంఘటన స్థలానికి మెటుపల్లి డీఎస్పీ రాములు,సిఐ అనిల్ కుమార్ లు చేరుకుని పరిశీలించారు.

# పోలీసుల నుంచి తప్పించుకునే యత్నంలో పత్తి చేనులు ధ్వంసం

చందుర్తి అక్టోబర్ 16 ప్రభాతవార్త:

పోలీసుల రాకను గమనించిన ఇసుక అక్రమ రవాణాదారులు వారి చెర నుండి తప్పించుకునేందుకు పత్తి పంటను ధ్వంసం చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ రెవెన్యూ పరిధిలో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన నాంపల్లి నవీన్, తీపి రెడ్డి సుధాకర్ రెడ్డి, చందుర్తి మండలం మూడ పల్లి గ్రామానికి చెందిన రాచర్ల రామస్వామి అనే ముగ్గురు రైతుల పంట చేనుల నుంచి



ఇసుకను సుధాకర్ రెడ్డి చేనులో అన్లోడ్ చేసి తప్పించుకున్నారని తెలిసింది. చందుర్తి మండలం ఎన్గల్ మర్రి గడ్డ, హనుమాజీపేట మూడు గ్రామాల శివారు మధ్యలో ఉన్న ఒర్రెల్లో ఉన్న ఇసుకను ట్రాక్టర్ యజమానులు లోడ్ చేశారు. అంతలోనే పోలీసులు రాకను పసిగట్టిన ఇసుక అక్రమ రవాణా దారులు పంట చేన్లో ఇసుక డంపు చేసి పత్తి చేను మధ్యలో నుంచి ట్రాక్టర్ వెళ్లడంతో పత్తి పంట ధ్వంసం అయిందని వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.




# గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణానికి చెందిన చొప్పరి పృథ్వీరాజ్ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తుండగా గురువారం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పృథ్వీరాజ్ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నట్టు సమాచారం రావడంతో అతడిని అదుపులోకి తీసుకొని,తనిఖీ చేయగా అతని నుండి 103 గ్రాముల గంజాయి లభించిందని పేర్కొన్నారు. పృథ్వీరాజ్ పై కేసు నమోదు చేసి,గంజాయిని, మొబైల్ ఫోన్ను స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. గంజాయిని సరఫరా చేసినా,వినియోగించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

# పురుగుల మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పిట్టల నర్సయ్య(62) అనే వ్యక్తి బుధవారం పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిట్టల నర్సయ్య అప్పుల బాధతో మనస్థాపానికి గురై బుధవారం మధ్యాహ్నం పొలం వద్ద పురుగుల మందుత్రాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా గమనించిన కుటుంబ సభ్యులు కరీంగనర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా గురువారం ఉదయం చికిత్సొందుతూ మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# ఫారెస్ట్ అధికారులపై దాడి కేసులో నిందితులు రిమాండ్

ప్రభాతవార్త కోనరావుపేట:



విధి నిర్వహణలో ఉన్న ఫారెస్ట్ అధికారులపై దాడి చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్కు తరలించినట్లు కోనరావుపేట ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన పోలీస్ స్టేషన్లో విలేకరు సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 11, న రాత్రి గస్తీ నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కొంగర సుదర్శన్, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ స్టాఫ్ డప్పుల బలరాంలను మర్రిమడ్ల ఏకలవ్య పాఠశాల వద్ద ఇద్దరు వ్యక్తులు అడ్డుకున్నారు. మర్రిమడ్ల గ్రామానికి చెందిన కడకుంట్ల విజయ్, చెలిమెల ప్రవీణ్ లు రాత్రి సమయంలో రోడ్డుపై మద్యం సేవిస్తూ, ఫారెస్ట్ అధికారులతో గొడవపడి, వారి గల్లా పట్టుకొని నెట్టివేశారు. ఈ ఘటనపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుదర్శన్ ఫిర్యాదు మేరకు కోనరావుపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. కేసు దర్యాప్తులో భాగంగా గురువారం ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొలనూరు గ్రామ పరిసర ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం పై పోత్కపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి 5 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3050/ రూపాయలు, పేక పత్తలు స్వాధీనం చేసుకున్నారు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ సెల్ నెంబర్ 8712656514 కు సమాచారం అందించాలని సూచించారు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ రమేష్ హెచ్చరించినారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని వారన్నారు

## బిసిల హక్కుల సాధనకై రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



బీసీ హక్కుల సాధనకై ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. కోరుట్ల పట్టణములోని గాంధీ రోడ్డు లో ఎస్ ఎస్ కే (ఖత్రి) భవన్ లో బి సి సంఘ నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు .ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ ఈ నెల 18 శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర బంద్ ను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. బి సి లకి దక్కాల్సిన వాటా బి సి లకి అందజేయాలని,పట్టణము పరిసర గ్రామ ప్రజలు బి సి విద్యార్థి,యువజన,సంక్షేమ సంఘం సభ్యులు అందరు బంద్ లో పాల్గొని బి సి రిజర్వేషన్ లను అందిపుచ్చుకోవాలని, పట్టణములోని వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యా సంస్థలు, బస్ లు, బ్యాంకు లు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని కోరారు. బి సి బలమైన రాజకీయ శక్తి గా ఎదగాలని బి సి అందరు సంఘటితం గా ఉండి బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్, విజయ, మమత, సుతారి రాములు, రాజేశం,నల్ల వెంకటేశ్వర్, గట్ల నరేష్, కె రాజేశం, ఎన్ గంగాధర్, బాలే అజయ్, బి సి కుల సంఘాలు బి సి జె ఏ సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర డిజిపీ, ఇంటలిజెన్స్ చీఫ్ లను మర్యాద పూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**





తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి ని డిజిపి కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్ అధికారిగా నూతనంగా నియమితులైన విజయ్ కుమార్ ను సైతం కలిసి శాలువాతో సన్మానించారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలం గోవిందారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ ఈ శిబిరంలో మొత్తం 132 గేదెలకు, 42 ఆవులకు టీకాలు వేసినట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్ ఈ టీకాల కార్యక్రమాన్ని సందర్శించి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర, పి. దేవయ్య, మురళి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ఎంపికపై అభిప్రాయ సేకరణ

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి నియామక ప్రక్రియలో భాగంగా గురువారం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నేతలతో ఏఐసీసీ పరిశీలకుడు శ్రీనివాస్ మనే విడివిడిగా అభిప్రాయ సేకరణ చేపట్టారు. కాంగ్రెస్ లో ఓ వర్గానికి మద్దతు ఇచ్చిన నాయకులు,కార్యకర్తలు డిసిసి కార్యాలయం వద్ద గేట్ కి తాళం వేసి ఆందోళన చేపట్టారు.. అభిప్రాయ సేకరణకు వచ్చిన నాయకుల ముందే బాహాబాహీకి కార్యకర్తలు దిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.పార్టీలో పని చేసిన వారికే పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టినట్లు తెలుస్తోంది.

## అంగన్వాడీ లో పిల్లలకు అన్న ప్రాసన, అక్షరా భ్యాసం

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం లో పోషణ మాసం సందర్భంగా స్థానిక అంగన్వాడి కేంద్రాలలో గురువారం రోజున పోషణ మాస కార్యక్రమం, పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఐ సీ డీ ఎస్ సూపర్ వైజర్ సుల్తానా మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు పొందే ఆహారముపై తల్లులకు అవగాహన కలిగించాలని, మహిళా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## 18న జరిగే రాష్ట్ర బందుకు టిజేఎస్ సంపూర్ణ మద్దతు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

బిసి రిజర్వేషన్ల సాధనకు బిసి జెఎసి ఈనెల 18న బంద్ ఫర్ జస్టిస్ రాష్ట్ర బంద్ కు టిజేఏస్ సంపూర్ణ మద్దతు ప్రకటించినదని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహా లోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని అన్నారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవో తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని అన్నారు. 18 న జరిగే బంద్ కు ప్రజాస్వామిక వాదులందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు పలకాలని ఆయన అన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయుని బదిలీ

*కోనరావుపేట రూరల్, అక్టోబర్ 16:*



మండలంలోని వట్టిమల్ల గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులి రాజు గౌడ్ బదిలీ అయ్యారు. బదిలీ పై చిర్ల వంచకు వెళ్లిన హెచ్ ఎం ను గురువారం పాఠశాలలో విద్యార్థులు ఘనంగా ఆత్మీయ వీడ్కోల్ సమావేశం కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నృత్యాలతో అలరించగా, పాడిన పాటలు పలువురుని ఆకట్టుకున్నాయి. అనంతరం హెచ్ ఎం ను శాలువ తో సన్మానించి, చిత్ర పఠాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతి రావు, ఉపాధ్యాయులు గంగాధర్,శ్రీనివాస్,తరక్ చందు,చంద్రశేఖర్, పద్మ, కృష్ణవేణి, తాజామాజీ సర్పంచ్ కొమ్ము స్వప్న దేవరాజ్,మాజీ ఉపసర్పంచ్ పుంగం గౌడ్, గొల్లపల్లి తాజమాజీ సర్పంచ్ గోపు పరుశురాముల, యువకులు, గ్రామస్థులు ,విద్యార్థులు పాల్గొన్నారు.




## అయిలా పూర్లో పోషణ మాసోత్సవం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గురువారం పోషన్ మాసోత్స వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామంలోని రైతువేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాస ఉత్స వంలో భాగంగా సీఈడీపీవో మణమ్మ, ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, జంక్ ఫుడ్,ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించే విధంగా తల్లిదండ్రుల బాధ్యతని సూచించామన్నారు. అనంతరం సామాజిక వేడుకలో భాగంగా పిల్లలకు అన్నప్రసన,అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సమీనా,ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధిక,హెల్త్ సుప కార్యదర్శిర్వైజర్ జస్సీ,ఏఎన్.ఎం కవిత రాణి, కార్యదర్శి నవీన్,జిల్లా సఖి టీం మహిళ సాధికారిత ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.....

## పలు ఆలయాల హుండీల లెక్కింపు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని శ్రీ సాయిబాబా, శ్రీ వెంకటేశ్వర స్వామి, మండలంలోని వెంకటాపూర్ శ్రీ వెంకటేశ్వరాలయాల్లో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీలు లెక్కించారు. శ్రీ సాయిరామ దేవాలయంలో రూ. 1లక్షల 34వేల 591, మండలంలోని వెంకటాపూర్ రూ. 54వేల 739, పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో రూ. 1లక్ష 5వేల 267 ఆదాయం ఆలయానికి సమకూరినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు ఏం. రాజా మొగిలి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లు, సభ్యులు పట్టణ పుర ప్రముఖులు, ఈవోలు కాంతారెడ్డి, విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలయ్యే దాకా పోరాటం ఆగదు



**కోరుట్ల, ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్ అమలయ్యే దాకా పోరాటం ఆగదని, 42!! బిల్లులు పార్లమెంటులో ప్రవేశ పెట్టి ఆమోదించాలని సిపిఐ నాయకులు సుతారి రాములు అన్నారు. పట్టణంలోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి లకు రిజర్వేషన్లు దక్కకుండా అగ్రకులాలు చేస్తున్న కుట్రలను బీసీలు తిప్పి కొట్టాలన్నారు. బీసీ శ్రేణుల ఐక్యత చాటుకుందామని, ఈనెల బిసి వర్గాల జేఏసీ పిలుపు 18న రాష్ట్ర బందును విజయవంతం చేయాలని పట్టణ రవాణా వ్యాపార వాణిజ్య వర్గాలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు గోపాల్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# సిపిఎస్ రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏనుగు సత్యనారాయణ**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

సిపిఎస్ రద్దు పరసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనిరాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏనుగు సత్యనారాయణ పేర్కొన్నారు జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు టీజీవో కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏనుగు సత్యనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్న రిపోర్టు వెంటనే అధికారుల మరియు మంత్రుల సబ్ కమిటీ నుండి పిఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని ఫిట్మెంట్ 51 శాతం తగ్గకుండా ప్రకటించాలని, బాకీ పడిన ఐదు డిఏలకు కాను వెంటనే రెండు డిఏలకు గాను దీపావళికి ఒక డి ఏ ను ప్రకటించి మిగతావి మూడు పిఆర్సి లో కలపాలని. దీనివల్ల ఉద్యోగులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. సబ్ కమిటీ ప్రకటించిన విధముగా పెండింగ్ బిల్లులకు గాను ప్రతి మాసం 700 కోట్లు విడుదల చేస్తూ అట్టి విడుదల చేసిన డబ్బు ఏ ఏ శాఖలకు జమ చేసినారు వివరములు తెలిపాలని. సామాన్య ప్రజలకు 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించి ఉద్యోగులకు మాత్రం రెండు లక్షలు మాత్రమే మంజూరి ఇవ్వడం బాధాకరమని కమిటీ ప్రతిపాదించిన నగదు రహిత వైద్య పథకం వెంటనే ప్రవేశపెట్టాలని ఉద్యోగులు ఇట్టి పథకానికి తమ వంతు కాంట్రిబ్యూషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం కూడా దానికి సమానంగా జమ చేసి ఉద్యోగులందరికీ కూడా ఉచిత వైద్యం అందేలా చేయాలని ఇది ఈ మాసంలోనే ప్రకటించాలని కోరారు. 30 నుండి 35 సంవత్సరాల ప్రభుత్వం ఉద్యోగం చేసిన ఉద్యోగులకు రిటైర్ అయిన తర్వాత



పెన్షన్ లేకపోవడం చాలా బాధాకరమని ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ప్రస్తుతం దాదాపు 35 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులందరికీ వారు దాచుకున్న డబ్బు జిపిఎఫ్. బిలి. ఆర్జిత సెలవులు. మరియు ఉద్యోగ విరమణ తదుపరి చెల్లించవలసినటువంటి గ్రాట్యూటీ కమిటేషన్ వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం ఆడహక్ మండల పంచాయతీ అధికారుల సమస్యలను పరిష్కరించుట గాను రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏనుగుల సత్యనారాయణ ని మండల పంచాయతీ అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవిబాబు, కార్యదర్శి మామిడి రమేష్, జగిత్యాల జేఏసీ చైర్మన్ నాగేందర్ రెడ్డి. టీఎన్జీవో కార్యదర్శి అమరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుబద్దం రాజేందర్ రెడ్డి, అశోక్ రాజు, ఉమేశ్వరి. విజేందర్. సురేష్ రెడ్డి. ప్రవీణ్. సుజాత లక్షి శ్రీ. రమ్య. అక్షయ్ పాల్గొన్నారు.

## సహకార శాఖ ఎన్జీఓల నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాలలో సహకార శాఖ నాన్ గేజిటెడ్ ఆఫీసర్స్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించడం జరిగినది. ఎన్నికల అధికారిగా టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి వ్యవహరించడం జరిగినది. ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్ లు హాజరైనారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహకార శాఖ ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా సహకార అధికారి సిహెచ్.మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులందరం సమన్వయం తో పని చేసి జిల్లా లో సహకార శాఖ ను ముందు వరుసలో ఉంచేందుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో సహకార శాఖ నూతన జిల్లా అధ్యక్షులు గా ఎండీ. నిజముద్దీన్, కార్యదర్శి గా చైతన్య, కోశాధికారి గా అభిషేక్, ఉపాధ్యక్షులు గా స్వప్న, అబ్దుల్ ఖలీం, వేణు మాధవ్, కార్యవర్గ సభ్యులు గా వెంకట సాయి రెడ్డి ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కోశాధికారి సాహెద్ బాబు, సూపరింటెండెంట్ ఎండి.అసద్, రాము, అబ్దుల్ సలాం, రాజేశ్వరి, సాయి కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరీఫ్ వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఈ వానాకాలం ధాన్యం కొనుగో లు ప్రణాళిక పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు గురువారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయములో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత వానాకాలం , యాసంగి 2024-2025 సీఎంఆర్ చెల్లింపులపై, ప్రస్తుతం వానాకాలం 202526 యొక్క వరిధాన్యం కొనుగోలు విషయములో రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 202526 సీజన్ నందు 666500 ఎంటిఎస్ ల వరిధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ వానాకాలం సీజన్ లో వరి ధరలు గ్రేడ్ ఏ 2389/, కామన్ ధరలు - 2369/ కలవు. ఈ సీజన్ కు గాను ఐ కే పి 137, పిఎసిఎస్ 285 మెప్మ1 మొత్తం - 423 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**చందుర్తి అక్టోబరు 16: ప్రభాతవార్త:**



అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ గురువారం తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం గురువారంమర్రిగడ్డ నుండి దేవునితండా ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా జోగాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను, డ్రైవర్లు దేవరాజ్, రత్నం సంజీవ్ అదుపులోకి తీసుకొని తగిన చర్యల నిమిత్తం సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## పాఠశాల పర్యవేక్షణ బాధ్యతలపై హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

**చందుర్తి అక్టోబరు 16: ప్రభాతవార్త:**




పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతను ప్రాథమిక పాఠశాలల ప్రాథమిక ఉపాధ్యాయులకు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న మని ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ అన్నారు. పాఠశాల విద్యాశాఖ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చందుర్తి మండల కేంద్రలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు గ్రీన్ బ్యాడ్జీలు ధరించి రాష్ట్ర పాఠశాల విద్యా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింగిరెడ్డి జలేందర్ రెడ్డి, గడప రఘుపతి రావు, మొలిగె శంకరయ్య, గుర్రం కృష్ణారెడ్డి,జువ్వాడి అనిల్ రావు, ధర్మపురి శ్రీనివాస్, వేముల సుజాత, రాకం రవి కుమార్, కాపిల్ల నరేష్ పాల్గొన్నారు.

## కస్తూర్బాలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త:**





ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా కృషి విజ్ఞాన్ కేంద్రం రామగిరి ఆధ్వర్యంలో గురువారం కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల పన్నూరులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డా. ఎ. శ్రీనివాస్, ప్రధాన శాస్త్రవేత్త,అధిపతి, కృషి విజ్ఞాన్ కేంద్రం విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆహారం ఆరోగ్య నిర్మాణంలో, శ్రేయస్సులో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో వివరించారు. అలాగే బాలికల ఎదుగుదల, అభివృద్ధికి పోషకాహార ప్రాముఖ్యతను ప్రస్తావించారు.డా. బి. నవ్య విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు, విటమిన్లు అందుకునే విధంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.యవ్వన దశలో బాలికలు ఎదుర్కొనే సమస్యలు వాటిని అధిగమించే మార్గాలను కూడా వివరించారు.కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ విద్యార్థినులకు అందజేస్తున్న ఆహార నియమాలు, శారీరక,మానసిక అభివృద్ధి కోసం పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా 8వ,9వ తరగతి విద్యార్థినుల కోసం చిన్న వ్యాస రచన పోటీ నిర్వహించగా, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డా. వై. వెంకన్న (పంట సంరక్షణ శాస్త్రవేత్త), డా. బి. భాస్కర్ రావు (హార్టికల్చర్ శాస్త్రవేత్త), డా. కిరణ్ పిల్లి (మట్టి శాస్త్రవేత్త) మరియు కస్తూర్బా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెనలు నిర్మించాలని అంబేద్కర్‌కు వినతి పత్రం

**చందుర్తి, అక్టోబర్ 16 ప్రభాత వార్త**



ఎన్గల్ గ్రామంలోని వాగుపై వంతెనలు నిర్మాణం చేపట్టాలని బిజెపి నాయకులు పుప్పల మోహన్ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి, పెద్దమ్మ గుడి ముందు గల వాగుపై రెండు వంతెనలు నిర్మించాలని అంబేద్కర్ విగ్రహానికి గ్రామస్తులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుప్పాల మోహన్ మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకులు స్పందించకపోవడం దురదృష్టకమన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామానికి రెండు వంతెనలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం సభ్యులు దాదాపు 50 మంది పాల్గొన్నారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా... డ్రైవర్ మృతి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున అదుపు తప్పిన ఇసుక ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ మృతి చెందాడు. విలాసాగర్ నుండి పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి ఇసుక తీసుకొని వచ్చి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో అతివేగంగా నడుపుతున్న ట్రాక్టర్ అదుపు తప్పడంతో పొలాల వద్ద బోల్తా పడింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ చింటూ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గుండె పోటు వస్తే అత్యవసర చికిత్స

## సీపీఆర్ జిల్లా వ్యాప్తంగా సిపిఆర్ అవగాహన వారోత్సవాలు ప్రారంభం.

## జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మనిషికి గుండె పోటు వచ్చినపుడు అత్యవసర చికిత్స హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం(సీపీఆర్)అని,ఈవిషయమై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,జిల్లా వ్యాప్తంగా సీపీఆర్ పట్ల అవగాహన వారోత్సవాలు ప్రారంభించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు.పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆకుల శ్రీనివాస్ తో కలిసి జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ కార్డియో పల్మనరీ రెససిటేషన్(సీపీర్)పై గురువారం అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..గుండె కొట్టుకోవడం ఆగిపోవడం,ఊపిరి అందని వంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడం ద్వారా సదరు వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.గుండె కొట్టుకోవడం,శ్వాస తీసుకోవడం ఇబ్బంది అయినప్పుడు,రక్త ప్రసరణ ఆగిపోయిన సందర్భాల్లో,సమీప వ్యక్తులు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా బాధితుని ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు సీపీఆర్ చేసే పద్ధతిని నేర్చుకోవడం



అత్యవసరమని,దానివల్ల కార్డియాక్ అరెస్టు కారణంగా జరిగే మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని,గుండె పోటు వచ్చిన వ్యక్తిని చదునైన నేలపై పడుకోబెట్టి,ఛాతీ మధ్యలో నిమిషానికి 100120 సార్లు ఒత్తిడి చేయాలని తెలిపారు.ముఖ్యంగా సీపీఆర్ చేసేటప్పుడు సదరు వ్యక్తి కి నీరు త్రాగించే ప్రయత్నం చేయవద్దని,ప్రమాదకరమని గుర్తు చేశారు.ప్రతి సంవత్సరం సుమారు 10శాతం మరణాలు కార్డియాక్ అరెస్టు వల్లనే సంభవిస్తున్నాయని, ఈఅవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచడం ముఖ్యమని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి,డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,డాక్టర్ తాటిపర్తి శివాని,అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ,అంగన్వాడీ టీచర్లు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# చెక్ బౌన్స్ కేసులో డబ్బులు చెల్లించకపోతే జైలు శిక్ష

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:** చెక్ బౌన్స్ కేసులో మెట్ పల్లి పట్టణానికి చెందిన వ్యక్తి బాధితుడికి డబ్బులు చెల్లించకపోతే,ఆరు నెలల జైలుశిక్ష విధించబడునని మెట్ పల్లి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ గురువారం తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళితే..చెక్ బౌన్స్ కేసు ఆరు సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం తీర్పు ఇవ్వగా.. మెట్ పల్లి పట్టణానికి చెందిన గంటా రామ్మోహన్ తన స్నేహితుడు అయిన గుంటుక ప్రసాద్ దగ్గర 2019 లో నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. సొమ్ముకు సంబంధించి ఫిర్యాదుదారు ప్రసాద్ కు గ్యారంటీగా ఎస్బిఐ చెక్కు నెంబర్ 295755 జారీ చేశారు. కాగా అట్టి చెక్కు తేది 03042019 రోజున బ్యాంకులో డబ్బులు లేక బౌన్స్ కావడంతో బాధితుడు మెట్ పల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తేది 27052019 రోజున గుంటుక ప్రసాద్ రామ్మోహన్ పై ప్రయివేట్ ఫిర్యాదును దాఖలు చేయగా, మెట్ పల్లి కోర్టు క్యాలండర్ కేసు నెంబర్ 143/ 2019 ద్వారా గంటా రామ్మోహన్ కు సమన్లు జారీ చేసింది. అనేక విచారణల అనంతరం గంటా రామ్మోహన్ పై నేరం రుజువు కావడంతో బాధితుడికి నెల రోజుల లోపు ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని,లేనిచో 6 నెలల జైలు శిక్ష అనుభవించాలని బుధవారం న్యాయమూర్తి తీర్పు చెప్పారు .

# వార్డు ఆఫీసర్లు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

## అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** వార్డు ఆఫీసర్లు తమ తమ వార్డులలో విధులు సక్రమంగా నిర్వర్తించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ (లోకల్ బాడీస్ ) కలెక్టర్ బి. రాజా గౌడ్ పేర్కొన్నారు. గురువారం మెట్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వివిధ శాఖల అధికారులతో, వార్డ్ ఆఫీసర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ ఆఫీసర్ల విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు వారి



పనితీరును విధులను కమిషనర్ మోహన్ ను అడిగి తెలుసుకున్నారు. 100 శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు ఆదేశించారు. వారికి కేటాయించిన లక్ష్యాన్ని 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మెట్ పల్లి మున్సిపాలిటీకి మొట్టమొదటిసారిగా సందర్శించి నందుకు గాను అడిషనల్ కలెక్టర్ ను మున్సిపల్ అధికారులు శాలువా కప్పి సత్కరించారు. పట్టణంలోని 16వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, డిప్యూటీ ఈఈ నాగేశ్వరరావు, రెవెన్యూ ఆఫీసర్ మీర్జా అజ్మతుల్లా బేగ్, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్, టీఎంసీ సోమిడి శివ, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ కు బిఆర్ఎస్ మద్దతు

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ల కొరకు బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈనెల 18న రాష్ట్ర బంద్ కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం మద్దతు ఇస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. బి.సి లకు42 శాతం రిజర్వేషన్ పై బి.సి జేఏసీ నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్తబంద్ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, పాల్గొని విజయ వంతం చేయాలని సూచించారు.ఈసమావేశంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు నల్ల తిరుపతి రెడ్డి,పుల్ల జగన్,ఆకుల రాజారెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# వాడుకోని వదిలివేసిన సంజీవని మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి..

## ధర్నాకు దిగిన కుటుంబం..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** జమ్మికుంట పట్టణంలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల మన్ననలు పొందిన సంజీవని మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి దానికి పాత్రదారి, సూత్రదారి అయిన దుర్గా ఆసుపత్రి యజమాని పడాల కిరణ్‌కుమార్ గౌడ్‌ను, ఆయన కుటుంబ సభ్యులను ఆసుపత్రి అభివృద్ధి చెందే వరకు వాడుకోని, అవసరం తీరక వదిలివేయడంతో ఆసుపత్రి ముందు కిరణ్‌గౌడ్ కుటుంబం గురువారం ఆసుపత్రి గేటు ముందు ధర్నాకు చెందిన సంఘటన జమ్మికుంట పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. చిన్న వయస్సులోనే ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తూ, దుర్గా మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి పేరుతో అటు వైద్యుల మన్ననలను, ఇటు ప్రజల మన్ననలు పొందిన కిరణ్‌కుమార్‌గౌడ్‌ను కొత్తగా వైద్య వృత్తిలోకి వచ్చిన పలువురు వైద్యులు ఆయనను నచ్చజెప్పి అందరం కలిసి ఆసుపత్రి పెడుదామని, నీకు ఇంత షేర్ ఇస్తామని ఉన్న ఆసుపత్రిని మూసివేయించి, సంజీవని ఆసుపత్రి పేరుతో కొత్త హాస్పిటల్ తెరిచి ఆసుపత్రి మంచి పేరు రాగానే, కిరణ్‌ను వాడుకోని వదిలివేయడంతో కిరణ్ కుటుంబం రోడ్డునపడింది. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తనను ఆసుపత్రికి చెందిన ముగ్గురు ప్రముఖ వైద్యులు తనకు నచ్చజెప్పి నీకు ఇంత పర్సంటేజ్



ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆసుపత్రి అభివృద్ధి చెందడంతో తనను బయటకు గెంటివేసారని తనకు ఇవ్వల్సిన 80లక్షల రూపాయలు ఇస్తానని పెద్ద మనుషుల సమక్షంలో సమయం పెట్టి కాలం ముగిసిన తర్వాత వెళ్లి రూపాయలు అడిగితే డాక్టర్లు స్పందించడంలేదని, తన కుటుంబం రోడ్డున పడడంతో ఆసుపత్రి ముందు ధర్నాకు దిగవల్సి వచ్చిందని, నాడు పెద్దమనుషుల సమక్షంలో లెక్కలు చేసిన తీర్మాణానికి కట్టుబడి నా కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వకపోతే కుటుంబం మొత్తం ఆసుపత్రి ముందు ఆత్మహత్య చేసుకోవడానికైన వెనుకాడబోమని కిరణ్‌గౌడ్ హెచ్చరించారు. నా కుటుంబంలో ఎవరికైన ఎమైన జరుగుతే పూర్తి బాధ్యత సంజీవని ఆసుపత్రి ముగ్గురు వైద్యులు బాధ్యత వహించవల్సి ఉంటుందని కిరణ్ పేర్కొన్నారు. ఈ ధర్నాలో తన కుటుంబ సభ్యులు, పిల్లలు సైతం పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు మెటుపల్లి విద్యార్థులు

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:**



రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు పట్టణంలోని శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్‌లోని నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ప్రదీప్ గౌడ్ గురువారం తెలిపారు.బాలికల క్రికెట్లో వర్షిత,నితీష, మనుశ్రీ,బాలుర క్రికెట్ నుండి అకిరానందన్ మెట్పల్లి స్టేట్ లెవల్ క్రికెట్ కి ఎంపికైన సందర్భంగా వారిని శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ ఆధ్వర్యంలో కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మా విద్యార్థిని విద్యార్థులు స్టేట్ లెవెల్ క్రికెట్ లో ఎంపికైనందుకు వారిని అభినందిస్తున్నామని క్రికెట్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నామని అలాగే వారి కృషి కి పాటుపడిన పీఈటి ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

# ఎంపీడీఓ గా విజయ్ కుమార్, ఎంపీవో గా కిరణ్ కుమార్

**చిగురుమామిడి, ప్రభాత వార్త:** చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టి విజయ్ కుమార్, మండల పంచాయతీ అధికారిగా బి కిరణ్ కుమార్ లు చిగురుమామిడి మండలం నకు బదిలీ డిప్యుటేషన్ లో భాగంగా గురువారం రోజున విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. వీరిరువురు జమ్మికుంట, హుజూరాబాద్ మండలాల నుండి వచ్చినట్లు తెలిసింది. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ మధుసూదన్ సస్పెండ్ కాగా ఎంపీవో రాజశేఖర్ రెడ్డి హుజూరాబాద్ కు డిప్యుటేషన్ బదిలీ పై వెళ్లినట్లు తెలిసింది. గత వారం రోజులుగా మండల పరిషత్ లో అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకోగా వాటిలో మండలానికి ఎవరు వస్తారు? ఎవరు వెళ్తారు అనే మీమాంస కు గురువారం తో తెర పడింది. ఎట్టకేలకు ఇద్దరు వెళ్లారు, ఇద్దరు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను అర్హులైన వారిని గుర్తించి అందజేయాలని ఎంపీడీఓ సూచించారు. మండల అభివృద్ధి కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని ఎంపీవో కిరణ్ కుమార్ అన్నారు. ఎంపీడీఓ, ఎంపీవో లను పూల మాల, శాల్వతో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది సత్కరించి స్వాగతం పలికారు.

# కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలిమద్దతు ధర పొందాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్, పెద్దబోనాల, సర్దాపూర్ లో ఏఎంసీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప తో కలిసి గురువారం ప్రారంభించారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, మెప్మా ఆద్వర్యంలో మొత్తం 231 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు , తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని



రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.




## సి సి ఐ ద్వారానే రైతులు పత్తి అమ్మకాలు జరుపుకోవాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



రైతులు కష్టపడి పండించిన పత్తి,వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం సూచించారు. మండలంలోని పొత్తూరు మరియు నర్సక్క పేట గ్రామాలలో కిసాన్ కపాస్ అప్లికేషన్ పని తీరును క్షేత్రస్థాయిలో గురువారం రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిసాన్ కపాస్ యాపు నందు రైతులు పత్తి పంటను సిసిఐ ద్వారా అమ్ముకోవడానికి ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఏదైనా క్షేత్రస్థాయిలో సమస్యలు ఉన్నట్లయితే సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిలను సంప్రదించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి లలిత,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రేపాకలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో రేపాకలో ఉచిత నేత్ర వైద్య శిభిరం జరిగింది.గురువారం మండలంలోని రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ వారు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రేపాక,సోవ నారంపేట,కిష్టాపూర్,ఆరెపల్లె,గుండారం,తాళ్ళల్ల పల్లె,కళ్లెపెల్లి గ్రామాలకు చెందిన 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,30 మందిని కంటి ఆపరేషన్ కొరకు గుర్తించారు.ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవే లక్ష ్యంగా ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.తినడానికి తిండి లేని పేద వారికి ఆహారం, బట్టలు అందించడం, వృద్దులకు చేతికర్రలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్



సిటీ ఎఫ్ డబ్ల్యూ సి బి సరళ,ఆర్ సి సంపత్ కుమారి,అధ్యక్షులు పాత కిరణ్ కుమార్ రెడ్డి,ఉపాధ్యక్షులు మారం ప్రశాంత్,కార్యదర్శి రొండ్ల ప్రభాకర్ రెడ్డి,కోశాధికారి టి. నాగశేషు,సభ్యులు మంద విష్ణు వర్ధన్ రెడ్డి,ఒంటెల సత్యలక్ష్మి ్మ,ఒంటెల రాఘవేందర్ రెడ్డి,కామిరెడ్డి సదాశివ రెడ్డి,గన్ను రాజిరెడ్డి, ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## జక్కు కృష్ణమూర్తి గౌడ్ కు జాతీయ ఉత్తమ గురు అవార్డు

*కమలాపూర్, ప్రభాత వార్త:*



డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన జక్కు కృష్ణమూర్తి గౌడ్ కు జాతీయ ఉత్తమ గురు అవార్డు - 2025 ను కళాభారతి ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం జ్ఞాపిక, మెడల్, శాలువా, ప్రశంస పత్రంతో పీపుల్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ చైర్మన్ గంగారపు మల్లేశం ఘనంగా సత్కారించారు. కృష్ణమూర్తి ఉపాధ్యాయుడిగా ప్రభుత్వం తరపున ఉన్నత పాఠశాల కరీంనగర్ లో అంకిత భావంతో విద్యార్థులలో విజ్ఞన తృష్ణను పెంపొందిస్తూ సృజనకారుడిగా సమాజంలోని పలు అంశాల పై చైతన్య స్ఫూర్తిని నింపుటకు సాహిత్యకారుడిగా, ప్రముఖ రేడియో, టివి, రంగస్థల కళాకారునిగా విభిన్న పాత్రలు పోషిస్తూ ఉత్తమ సేవలను అందిస్తున్నందుకు గాను జాతీయ ఉత్తమ గురు అవార్డు 2025 తో సత్కరించినట్లు గంగారపు మల్లేశం తెలిపారు. జక్కు కృష్ణమూర్తి గౌడ్ జాతీయ ఉత్తమ గురు అవార్డును పొందడం పట్ల ఉపాధ్యాయులు, కవులు, కళాకారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఏఐసిసి పరిశీలకులు దేబాశిష్ పట్నాయక్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

వరంగల్ నగరంలోని భద్రకాళి దేవస్థానం, వేయి స్తంభాల దేవాలయాలలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి పరిశీలకులు దేబాశిష్ పట్నాయక్ సందర్శించినట్లు మాజీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరి, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సామాన్య రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ విష్ణుదాస్ వంశీధర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. వేద పండితులు తీర్థ ప్రసాదాలు అమ్మవారి వస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కో ఆర్డినేటర్ డాక్టర్ నాగులూరి అరుణ్ కుమార్ గౌడ్, పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

-- డాక్టర్ నాగరాజు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఎంజెపి బాలురు పాఠశాలలో సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని వైద్యులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థిని, విద్యార్థులకు ప్రాణ రక్షణ పై అవగాహన పెంపొందించే లక్ష్యంతో వైద్యాధికారి డాక్టర్ నాగరాజు సిపీఆర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు హాజరైన వారికి గుండె ఆగిపోయిన సందర్భంలో తక్షణమే ఎలా సిపిఆర్ ఇవ్వాలి, ఛాతి పై ఒత్తిడి, శ్వాస ఎలా ఇవ్వాలి అనే అంశాల పై ప్రత్యక్ష ప్రదర్శనతో అవగాహన కల్పించారు. శిక్షణతో సాధారణ ప్రజలకు అత్యవసర పరిస్థితులలో ప్రాణ రక్షక చర్యలు చేపట్టే నైపుణ్యం అందించాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని అన్నారు. ప్రతి ఒక్కరు సిపిఆర్ నేర్చుకోవడం సమాజానికి ఎంతో అవసరం ఒక చిన్న చర్య ప్రాణాన్ని రక్షించగలడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి ప్రిన్సిపాల్, డాక్టర్ అరుణ్, హెల్త్ అసిస్టెంట్ రాము, బాబు, విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు చట్టం - 2005 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రిన్సిపాల్ జి. మాధవి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథి బెల్లి రాజయ్య మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం ప్రజలకు అత్యంత శక్తివంతమైన సాధనం అని అన్నారు. ఈ చట్టం ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ హక్కులను గుర్తించి, సమాజంలో అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ జి. మాధవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉందని అన్నారు. ఈ అవగాహన విద్యార్థుల నుంచే ప్రారంభం కావాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ. జ్యోతి, స్టూడెంట్ కౌన్సిలర్స్ జి. కుమార్, కే. రజిత, అధ్యాపకులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధార్థ పాఠశాల విద్యార్థి ఎంపిక

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

రాష్ట్రస్థాయి అండర్14 కబడ్డీ పోటీలకు పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విద్యార్థి నితిన్ ఎంపికయ్యారు. ఈనెలలో 16 నుండి 18 వరకు హైదరాబాద్ లోని పటన్ చెరువు సంగారెడ్డి జిల్లాలో జరిగే పోటీలో హాజరవుతారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ గౌడ్ విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిజ్జు దేవస్య, మార్టిన్ లూథర్, మదన్ తదితరులు పాల్గొన్నారు

యువకునిపై హత్యాయత్నం నిందితుడు అరెస్ట్


మండలములోని కంది కట్కూర్ గ్రామానికి చెందిన జక్కుల శ్రీనివాస్ పై అదే గ్రామానికి చెందిన నక్క రవి గురువారం ఉదయం హత్యాయత్నానికి పాల్పడ్డట్లు రూరల్ సి ఐ మొగిలి తెలిపారు.కొంతకాలంగా డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయని,అదే విషయంలో గతంలో పెద్ద మనుషుల సమక్షములో పంచాయతీలు కూడా జరిగినట్లు పేర్కొన్నారు.డబ్బుల విషయం లో విసిగి పోయిన నక్క రవి జక్కుల శ్రీనివాస్ ను చంపివేయాలని ఉద్దేశంతో ఉదయం కూరగాయలు కోసే చాకుతో దాడి చేయగా శ్రీనివాస్ చేతికి,గదవపై గాయాలు అయ్యాయన్నారు. బాధితుడు జక్కుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టినట్లు సీఐ మొగిలి పేర్కొన్నారు.నిందితుడు నక్క రవిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించామన్నారు.

# ఓటర్ ఐడి కార్డులు పంపిణీ చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డులు పంపిణీ చేయాలని, పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జగిత్యాల మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్



కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల, మెట్ పెల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు మధుసూదన్, శ్రీనివాస్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయిన జిల్లా విద్యార్థులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాజ్య స్తరియ బాల వైజ్ఞానిక ప్రదర్శని ఆర్ఎస్బీవీపీ) పుదిచ్చేరిలో జరిగిన దక్షిణ భారతదేశ స్థాయిలో చక్కటి ప్రదర్శన కనబరిచి ..జాతీయ స్థాయికి జగిత్యాల జిల్లా నుండి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మెట్పల్లి ఎంపికయింది వీరు వచ్చేనెల 18 నుండి 23 వరకు భోపాల్ నందు జరిగే జాతీయ స్థాయి రాజ్య స్తరియ బాల వైజ్ఞానిక ప్రదర్శన కి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మెట్ పల్లి విద్యార్థులు జి వర్షిత , వి వాగ్దేవి లు ఎంపికయ్యారు.

### వారు తయారు చేసిన పరికర వివరాలు

బహుళ ప్రయోజన పంటల సంరక్షణ పరికరంబహుళ ప్రయోజన పంటల సంరక్షణ పరికరం రైతులు పంటల సంరక్షణలో ఎదుర్కొనే అనేక సమస్యలకు పరిష్కారం అందిస్తుంది. ఈ పరికరానికి అమర్చిన ఫ్యాన్ గాలి దిశలో తిరుగుతూ శబ్దాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ శబ్దం వలన కోతులు, పక్షులు పంటలకు దగ్గరగా రాకుండా భయపడతాయి. రాత్రివేళ సౌరశక్తితో పనిచేసే దీపం వలన కీటకాలు ఆకర్షితమై కిరోసిన్ నీటితో నింపిన టబ్‌లో పడిపోతాయి మరియు చనిపోతాయి. ఈ ప్రయోగం జాతీయస్థాయికి ఎంపిక కావడానికి నిరంతరం ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లిన వారి గైడ్ టీచర్ ఐ సతీష్ కుమార్‌కి, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కనకతార కి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము జిల్లా సైన్స్ ఆఫీసర్ మచ్చ రాజశేఖం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కేజీబీవీలో కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంద్రాలపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం రోజున ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట్ వారు, కొడిమ్యాల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరిల ఆధ్వర్యంలో కిశోర బాలికలకు జంక్ ఫుడ్ ప్రభావం, పోషకాహార ప్రాధాన్యం అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి విచ్చేసిన ఏసిడిపిఓ అరవింద మాట్లాడుతూ జంక్ ఫుడ్ దూరంగా ఉంచి, పచ్చి కూరగాయలు, పాలు, పండ్లు వంటి పోషకాహార పదార్థాలను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రక్తహీనత నివారించవచ్చు అని సూచించారు. అనంతరం విద్యార్థులకు రక్తహీనత (అనీమియా) సమస్యలపై వివరించి కిశోర బాలికలకు హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అలాగే పోషకాహారం పై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఉత్తమ వ్యాసరచనలు రాసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు సుధారాణి, ఉమా, ఏఎస్ఓ లావణ్య, సిహెచ్ఓ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటనర్సమ్మ, తిర్మలాపూర్ పంచాయతీ కార్యదర్శి నవీన్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాసంలో జిల్లాస్థాయి గోవిజ్ఞాన పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గోసంతతి పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జగిత్యాల జిల్లా గో సేవా విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గో విజ్ఞాన పరీక్షలను గురువారం పట్టణంలోని వాల్మీకి ఆవాసంలో నిర్వహించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పాఠశాల స్థాయి పోటీల్లో గెలుపొందిన సుమారు 350 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గో సేవా ప్రముఖ బీరెల్లి సంతోష్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి భారతీయ ఆర్థిక వ్యవస్థకు గోవు మూల కారణమన్నారు. గోవు ఒక జంతువు కాదని పురాతన కాలం నుండి గోమాతగా అభివర్ణిస్తూ పూజిస్తామన్నారు. గోవులోని విశిష్ట గుణాలను బాల్యం ఉండే విద్యార్థులకు స్థిరపడం కోసం పాఠశాల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో గో విజ్ఞాన పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు.



## స్కానింగ్ సెంటర్లు నిబంధన అతిక్రమించవద్దు

నిబంధనలు అతిక్రమిస్తే స్కానింగ్ సెంటర్ అనుమతులు రద్దు చేస్తాం

జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్కానింగ్ సెంటర్లు ప్రభుత్వం నిబంధన అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలాగేగర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు జగిత్యాల లోని పలు స్కానింగ్ సెంటర్లను, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా, ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు, కనపడే విధంగా లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరి చబడతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబడతాయి. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం ఏనుగంటి తదితరులు పాల్గొన్నారు.

## 18న బీసీ బందును విజయవంతం చేయాలి

టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం గా 18 న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని టీ బీసీ జేఏ సి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం టీ బీసీ జేఏ సీ జిల్లా శాఖ ముద్రించిన వాల్ పోస్టర్లను అంబేద్కర్ విగ్రహం ముందర సంఘాల నేతల్తో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, కార్య దర్శి శివ ప్రసాద్ ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏ సీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి, మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, లీగల్ సెల్ అధ్యక్షులు కే. రగునందన్ రెడ్డి, మనోహర్ పటేల్, బుక్కశెట్టి లక్ష్మి మీడియా కో ఆర్డినేటర్ కే. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల బకాయిలు చెల్లింపునకు రాజీలేని పోరాటం

టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పెన్షనర్ల బకాయిలు చెల్లింపులకు రాజీలేని పోరాటం చేస్తున్నామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో టీ. పి. సి. ఏ. జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హరి అశోక్ కుమార్ పాల్గొని పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు, అధికారులకు సభ్యత్వం ఇస్తూ వారిని సన్మానించారు. పెన్షనర్స్ వాయిస్ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల, అధికారుల పెన్షనరీ ప్రయోజనాల బకాయిలు అందక పెన్షనర్లు పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల ముల ప్రకాష్ రావు, ఎం. డీ. యా కూబ్, సంయుక్త కార్యదర్శులు కట్ట గంగాధర్, విఠల్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, మల్యాల అధ్యక్షులు ఎం. డీ. యా కూబ్, మెట్ పల్లి అధ్యక్షులు మురళి, రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, మధు సూదన్ రావు, వీరారెడ్డి, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ముందస్తు దీపావళి సంబరాలు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

దీపావళి పండుగ వెలుగులు నింపే పండుగ అని,ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించుకునేటువంటి గొప్ప పండుగని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ముందస్తుగా నిర్వహించినటువంటి దీపావళి సంబరాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.ప్రజలందరూ బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుకోవడం ఒక ఆనవాయితిగా వస్తున్నదని నేటికీ ఆ ఆనవాయితి కొనసాగించడం హర్షించదగ్గ విషయమన్నారు.ప్రకృతి పరంగా కాలుష్యం చోటు చేసుకుంటుందని తెలిపారు.మిఠాయిలు పంచుకుంటారని గృహాలను దీపాలతో అలంకరించుకొని ఆనంద కోలహాలంతో భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా జగతిని జాగృతం చేసే విధంగా ఈ పండుగను చాలా గొప్పగా జరుపుకుంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## గుండెపోటు సమయములో సి పి ఆర్ పద్ధతి పై అవగాహన

*శంకరపట్నం, ప్రభాతవార్త:*

మండలంలోని రైతు వేదికలో గురువారం బేటీ బచావో, బేటీ పడావో" అనేది బాలికలను రక్షి ంచడం మరియు వారికి విద్యను అందించడం భారత ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మహిళలకు విద్యార్థులకు గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రైనర్ తులసీదాస్ సిపిఆర్ పై అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు నాయక్ హాజరైనారు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని సెకండ్లు వృధా చేయొద్దన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షి ంచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేఖ వైద్యాధికారి శ్రవణ్ కుమార్, డాక్టర్ శ్రావణి, సూపర్వైజర్ అనిల్, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు గర్భిణీలు మహిళలు తదితరులు



## జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ప్రజాహితమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 72 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 19 లక్షల 51వేల రూపాయల విలువ చేసే చెక్కులు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనతికాలంలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల సగటు మహిళలకు మేలు జరుగుతోందని,ప్రతిరోజూ పట్టణాలకు వెళ్లి షాపుల్లో పని చేసే మహిళలకు నెలకు కనీసం వెయ్యి రూపాయల మేరకు బస్ చార్జీల ఖర్చు తప్పుతున్నాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో మందులను అందుబాటులో ఉంచడమే కాకుండా వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ప్రభుత్వ పరంగా కొంత మేరకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా సాయం అందజేస్తున్నామన్నారు. నిమ్స్ ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే వైద్య చికిత్సల కోసం ఎల్వోసీ ఇప్పిస్తున్నామన్నారు. దీని వల్ల పేదలకు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద తిమ్మాపూర్ మండలానికి ఇప్పటి వరకు 20 విడుతలుగా 1364 మందికి 3,50,32,900 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్షి ్మనారాయణగౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష ్మణ్, నోముల అనిల్ గౌడ్, గోదారి తిరుపతి, జేజేల సంపత్, పోతుగంటి శ్రీనివాస్, మేడి అంజయ్య, బానుక సంపత్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు దుస్తువుల పంపిణి....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం మాజీ సర్పంచ్, టిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 25 వేల రూపాయల విలువ గల దుస్తువులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు రమేష్ ను శా లువతో ఘనంగా సన్మానించారు



# కరీంనగర్ వార్త

## తిమ్మాపూర్ యం పి డి ఓ రాజీవ్ మల్హోత్రా....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నూతన యంపీడివో గా ఎన్.



రాజీవ్ మల్హోత్రా గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

## పోలీసులకు సీపీఆర్ పై శిక్షఫస్ట్ రెస్పాండర్‌గా పోలీసులు ప్రాణాలు రక్షించాలి

### కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

*కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:*

గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు అవలంబించాల్సిన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సిపి గౌష్ ఆలం అన్నారు.ఈనెల 13 నుండి 17 వరకు జరుగుతున్న సీపీఆర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా గురువారం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ నందు పోలీసు అధికారులకు, సిబ్బందికి కంటి పరీక్షలతో పాటు సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సమాజంలో ఖిఫస్ట్ రెస్పాండర్‌ఖిగా పోలీసులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా బ్లూ కోల్ట్స్ అధికారులు వెంటనే స్పందించి సీపీఆర్ చేసినట్లయితే ప్రాణాలను రక్షి ంచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ మధ్యకాలంలో వయస్సుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సీపీఆర్ పై అవగాహన అవసరమని సూచించారు.ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఇతరులకు, కుటుంబ సభ్యులకు నేర్పించాలన్నారు. పోలీసు శాఖ తరుపున కమీషనరేట్‌లోని అన్ని పోలీసు స్టేషన్లకు (స్టేషన్ కి రెండు చొప్పున) డెమో బొమ్మలను కొనుగోలు చేసి సిబ్బంది రెగ్యులర్ ప్రాక్టీస్ కోసం అందజేస్తామని సీపీ ప్రకటించారు. శిక్షణలో భాగంగా వైద్యులు సీపీఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, భీం రావు,ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక పోరుకు.. మావోయిస్టుల మద్దతు..


## స్థానిక సంస్థలలో 42శాతం బిసి రిజర్వేషన్లకై..

## 18న జరుగుతున్న బంద్‌ను జయప్రదం చేయండి..

## మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

దేశంలో, రాష్ట్రాలలో ఆర్ఎస్ఎస్, బిజెపి 11 సంవత్సరాలుగా ఫాసిస్టు నియంత్రత్వాన్ని అమలు జరుపుతుందని, భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మను సంస్కృతిని వర్ణవ్యవస్థ భావాజాలాన్ని ప్రచారం చేస్తూ.. కుల వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, దేశంలో ఆదివాసీ, దళిత, వెనుకబడిన, మైనార్టీల అస్థిత్వాన్ని సంస్కృతిని భాషను నిర్మూలించే విధంగా బిజెపి పాలన కొనసాగుతుందని భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ బుధవారం విలేకరులకు పంపిన ప్రకటనలో తీవ్రంగా దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల క్రితం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్‌ను కొరుతూ శాసనసభలో బిల్లును పాస్ చేసి, కేంద్రానికి పంపించింది. ఆ తర్వాత ఆర్డినెన్స్ కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికి ఆ తదుపరి రాష్ట్ర ప్రభుత్వం జివో 9ని విడుదల చేసినప్పటికి మన ఫెడరల్ రాజ్యాంగం దీని ప్రకారంగా రాష్ట్రానికి సంపూర్ణ అధికారాలు ఇవ్వబడ్డాయని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర సర్కారు పరిధిలోని అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి చట్టాలు చేసుకునే అవకాశం ఉన్నది. స్థానిక సంస్థల విషయం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదే.. అయినప్పటికి కేంద్ర ప్రభుత్వం మెలికలు పెడుతూ అడ్డుకోవడం జరుగుతుందని జగన్ లేఖలో వివరించారు. ప్రభుత్వం భూసాని వెంకటేశ్వర్‌రావు కమీషన్ రిపోర్టు (మార్చి 2025 ప్రకారం) జివోను విడుదల చేసిందని, సమస్యను మూలంలోకి పోయి అర్ధం చేసుకుంటే పరిష్కారం దొరుకుతుందని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో సూచించారు. అంతేకానీ స్వార్థ రాజకీయాల లబ్దికోసం ఒకరిమీద ఒకరు బురద జల్లుకోవడం వలన రాష్ట్ర ప్రజలకు నష్టం చేకూరుతుందని ఆయన లేఖలో అన్నారు. ఈ సమస్యలో న్యాయమైన చిక్కులను అడ్డుపెట్టి అసలు సమస్యను పక్కదారి పెట్టించే ప్రయత్నాలు అడ్డుకోవాలి. రాజ్యాంగం ప్రకారం సమస్యలను పరిష్కారించుకోవాలి అనుకున్నప్పటికి ఆర్థిక, సామాజిక న్యాయాన్ని మారుతున్న పరిస్థితుల్లో ఎలా సాధించాలి అనేది ప్రధానంగా ఆలోచించాలని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ పుట్టి వంద ఏళ్లు పూర్తయిన సందర్భంగా వంద రూపాయల నాణాన్ని, పోస్టల్ స్టాంప్‌ను ప్రదాన మంత్రి విడుదల చేయడంతో, స్వాతంత్ర్య పోరాటంలో విద్రోహకర పాత్ర పోషించిన ఆర్ఎస్ఎస్‌ను అధికార పీఠంమీద అధిష్టించినట్లుగా దేశ ప్రజలకు స్పష్టమైందని మావోయిస్టు నేత లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. ఇక రాబోవు కాలం మనువాదులకు అచ్చే దిన్‌గాను.. పీడిత ప్రజలకు దుర్దినాలుగా ఉంటుందని, ఈ స్థితిని మార్చేందుకు దేశ ప్రజలు స్పష్టమైన అవగాహన ముందుకు సాగాల్సి ఉంటుందని జగన్ లేఖలో పేర్కొన్నారు. దేశంలో గత 30 సంవత్సరాలుగా కార్పోరేట్ అనుకూల ఆర్థిక, రాజకీయ పాలసీలు అమలు జరుగుతున్నాయన్నారు. దీని మూలంగా ఆర్థిక అసమానతలు, సామాజిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని, దీని ఫలితంగానే ఎన్నో పోరాటాలు పుడుతున్నాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షల్లో భాగంగానే బిసి రిజర్వేషన్లు ముందుకు వచ్చిందని జగన్ తన లేఖలో వివరించారు. నేడు కొనసాగుతున్న కార్పోరేట్ అనుకూల ఆర్థిక పాలసీలు రద్దు చేయబడితే మౌళిక సమస్యలు పరిష్కారం అవుతాయి.. కానీ కేంద్రంలో అనేక రాష్ట్రాలలో తప్పుడు పద్దతుల్లో అధికారంలోకి వచ్చిన మనువాదులు నయాభారత్, నిర్మాణం చేయాలని ప్రజల మీద వ రా ం ణ కా ం డా లు జరుపుతున్నారని ఆయన లేఖలో దుయ్యబట్టారు. ఈ సమస్యకు పరిష్కారంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా న్యాయపరంగా చట్టాన్ని తెచ్చేందుకు పోరాడవల్సి ఉంటుందని, పార్లమెంట్‌లో చట్టం ద్వారా ఈ సమస్య పరిష్కారం అవుతుంది. అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు, విద్యార్థులు ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఐకమత్యంగా కలిసి ఈ సమస్య పూర్వ పరాలను ప్రజలకు అర్థం చేయించి గట్టి ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే 42శాతం బిసి రిజర్వేషన్ సాధించుకోగలుగుతామని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 18న జరపతలపెట్టిన అఖిల పక్షాల సంపూర్ణ బందుకు మావోయిస్టు పార్టీ మద్దతు తెలుపుతున్నట్లు జగన్ లేఖలో తెలిపారు.



భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన

16/అక్టోబర్/2025

ప్రియమైన ప్రజలారా!

ఆర్ఎస్ఎస్-బీజేపీ 11 సంవత్సరాలుగా దేశంలో ఫాసిస్టు నియంతృత్వాన్ని అమలు జరుపుతోంది . రాజ్యాంగాన్ని పక్కన పెట్టి మనుస్మృతిని, వర్ణ వ్యవస్థ భావజాలాన్ని ప్రచారం చేస్తూ కుల వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోంది . దేశంలోని ఆదివాసి, దళిత, వెనుకబడిన కులాల, మైనార్టీల అస్తిత్వాన్ని, సంస్కృతిని, భాషను నిర్మూలించే విధంగా పరిపాలన కొనసాగుతోంది. ఆర్ఎస్ఎస్ పుట్టి 100 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా 100 రూపాయల నాణేన్ని, పోస్టల్ స్టాంపును ప్రధాన మంత్రి విడుదల చేయటంతో, స్వతంత్ర పోరాటంలో విద్రోహకర పాత్ర పోషించిన ఆర్ఎస్ఎస్ ను అధికార పీఠం మీద అధిష్టించినట్లుగా స్పష్టమైంది. ఇక రాబోవుకాలం మనువాదులకు అచ్చేదిన్ గాను, పీడిత ప్రజలకు దుర్దినాలుగా ఉంటుంది. ఈ స్థితిని మార్చేందుకు దేశప్రజలు స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగాల్సి ఉంటుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల క్రితం స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ ను కోరుతూ శాసన సభలో బిల్లును పాస్ చేసి కేంద్రానికి పంపించింది. తరువాత ఒక ఆర్డినెన్స్ కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఆ తదుపరి GO 9ని విడుదల చేసింది. మనది ఫెడరల్ రాజ్యాంగం. దీని ప్రకారం రాష్ట్రాలకి అధికారాలు ఇవ్వబడ్డాయి. రాష్ట్ర పరిధిలో విషయాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి చట్టాలు చేసుకునే అధికారం ఉన్నది. స్థానిక సంస్థల విషయం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదే. ప్రభుత్వం బుసాని వెంకటేశ్వరరావు కమిషన్ రిపోర్ట్(మార్చ్ 2025) ప్రకారం జీఓను విడుదల చేసింది. సమస్యను మూలం లోకి పోయి అర్థం చేసు కుంటే పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ స్వార్థ రాజకీయాల లబ్ది కోసం ఒక్కరిమీద ఒక్కరు బురద చల్లుకోవడం వలన ప్రజలకు నష్టం చేకూరుతుంది.

ఈ సమస్యలో న్యాయపరమైన చిక్కులను అడ్డు పెట్టి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలి. రాజ్యాంగం ప్రకారం సమస్యలను పరిష్కరించుకోవాలని అనుకున్నప్పటికీ, రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని మారుతున్న పరిస్థితుల్లో ఎలా సాధించాలి అనేది ప్రధానంగా ఆలోచించాలి . దేశంలో 30 సంవత్సరాలుగా కార్పొరేట్ అనుకూల ఆర్థిక, రాజకీయ పాలసీలు




## హుజురాబాద్ లో అంబేద్కర్ కు బిసి నేతల వినతి పత్రం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

బిసిలకు 42శాతం రిజర్వేషన్ అంశం పై హుజురాబాద్ పట్టణంలో వివిధ బిసి సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్ష కాదని, ఇది బిసిల హక్కు అని, తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్ రక్షించుకోవడం కోసం ఈ నెల 18న బిసి జేఏసి ఇచ్చిన బందును విజయవంతం చేయాలని కోరారు. బిసిలను అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తూ ఓట్ల కోసమే తాయిలాలు ఇస్తున్నాయని అన్నారు. బిసిలు చైతన్యవంతులయ్యారని, మా హక్కులు మేము కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, సందెల వెంకన్న, ఇప్పకాయల సాగర్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, మార్త రవీందర్, తిరుపతి గౌడ్, నాగరాజు, భాస్కర్, శివమణి, మధుకర్, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు మరో అగ్రనేత ఆశన్నతో పాటు 170 మంది మావోయిస్టులు చత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి ముందు లొంగుపాటు..?

## నక్సలిజంపై పోరులో.. నేడు ల్యాండ్ మార్క్‌డే..


## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మావోయిస్టు పార్టీ కార్యాకలాపాలు 2024కు ముందు 128 జిల్లాలలో దేశ వ్యాప్తంగా సమాంతర ప్రభుత్వాలను నిర్వహించాయి. దేశంలో మావోయిస్టుల కార్యాకలాపాలు అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందని భావించిన కేంద్ర ప్రభుత్వం 2024 నుండి మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోం మంత్రులు, పోలీస్ ఉన్నతాధికారులతో చర్చలు జరిపి, అన్ని రాష్ట్రాలు నక్సలైట్ల సమస్యను శాంతి భద్రతల సమస్యగా పరిగణించి, సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని తలపెట్టిన మరుక్షణమే ఆపరేషన్ కగార్‌ను అమలులోకి తీసుకువచ్చి జార్ఖండ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 20వేల మంది పోలీస్ భద్రత బలగాలతో గత 22మాసాలుగా దండకారణ్యాలను జల్లెడ పడుతుండడంతో మావోయిస్టు పార్టీ దళాలకు ఉక్కపట్టినట్లుగా ఊపిరి పడక తలమునకలు అవుతున్నారు. ఇప్పటికే పోలీసుల ఎదురుకాల్పుల్లో కేంద్రకమిటీ, రాష్ట్ర కమిటీ నాయకులతో పాటు సుమారు 477మంది ఎదురుకాల్పుల్లో హతమయ్యారు. 2100మంది నక్సలైట్లు ఆయా ప్రభుత్వాల ముందు లొంగిపోయారు. 1785మంది నక్సల్స్‌ను పోలీసులు అరెస్టు చేసారు. నేటికి ఎన్‌కౌంటర్‌ల పరంపర కొనసాగుతుండడంతో దశాబ్దాలుగా ఉద్యమాలు కొనసాగిస్తున్న మావోయిస్టు అగ్రనేతల్లో అభిప్రాయాలు చోటుచేసుకోవడం దానికి ఆదిపత్యపోరు తోడడవడం, ఉద్యమంలో వందలాది మంది ప్రాణత్యాగాలు చేయడంతో కొద్ది రోజుల క్రితం మావోయిస్టు కేంద్ర కమిటీ అధిష్టాన సైందాతిక సిద్ధాంతాలను విబేదించి, మావోయిస్టు పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకునిగా కొనసాగిన మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సొనుదాదా, 22పేజీల సుదీర్ఘ లెటర్స్‌ను విడుదల చేసి ఆ పార్టీలో అంతర్గత చర్చకు దారితీసాడు. ఆ వెంటనే 61మంది మావోయిస్టులతో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్ ముందు లొంగపోవడంతో, మావోయిస్టు ప్లాటూన్ దళాలలో అంతమదనం మొదలైంది.

**రాష్ట్ర యాక్షన్ టీం కమాండర్ ఆశన్న 170మందితో లొంగుపాటు...?**

నాటి పీపుల్స్‌వార్ నేటి మావోయిస్టు పార్టీలో అత్యంత దాడులకు, ప్రతిదాడులకు సూత్రదారి అయిన తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్న 1991లో అప్పటి పీపుల్స్‌వార్ పార్టీలో చేరి, 1999లో పీపుల్స్‌వార్ యాక్షన్ టీం రాష్ట్ర అధిపతిగా ఆశన్న నియామకం అయ్యారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులను, పోలీస్ ఉన్నతాధికారులను మాటువేసి మట్టుపెట్టిన చరిత్ర ఆశన్నకు ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాటి దివంగత హోంమంత్రి ఎలిమినేటి మాదవరెడ్డ, ఐపిఎస్ కేఎస్ ఉమేష్‌చంద్ర లాంటి హత్యలకు ఆశన్న సూత్రదారి, పాత్రదారి అని పోలీస్ వర్గాలు



వెల్లడించాయి. మల్లోజుల లొంగిపోయిన మరునాడే.. తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న గురువారం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో తన వెంట ఉన్న 170మంది వివిత క్యాడర్‌లలో పనిచేస్తున్న మావోయిస్టు నేతలు, సభ్యులతో పాటు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ముందు ఆయుదాలు అప్పగించి లొంగిపోయినట్లు సాక్షాత్తు కేంద్ర మంత్రి అమిత్‌షా పేర్కనడం గమనార్హం ఈ లొంగుపాటు పర్వాన్ని శుక్రవారం అధికారికంగా ప్రకటిస్తారన్న విషయం తెలుస్తుంది. మావోయిస్టు నేత తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న భూపతిపై వందకుపైగా కేసులు ఉన్నాయని పోలీసులు పేర్కొంటున్నారు. మావోయిస్టు పార్టీలో ఫైర్‌బ్రాండ్‌గా ముద్రపడిన ఆశన్న లొంగపాటు మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టమని పలువురు ప్రజాసంఘాల నేతలు పేర్కొంటున్నారు. గురువారం బస్తర్, మాడ్ డివిజన్ కమిటీలో అత్యంత కీలకమైన నాయకులలో వాసుదేవారావు ఒకరు. జనజీవన స్రవంతిలోకి వస్తున్న మావోయిస్టులకు చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి స్వాగతం పలికారు. ఆశన్నతో పాటు మావోయిస్టు ముఖ్య నాయకులు, స్పెషల్ జోన్ కమిటీ నాయకులు భాస్కర్, మాడ్వి, రాజు సలాం, రిజనల్ కమిటీ సభ్యులు రథన్ అలం, ప్రసాద్ తరం, హిరాలాల్ కొర్రమా, ఐదోవ నెంబర్ కమిటీ సభ్యుడు జుగ్ను కవచి నర్సింగ్ నేతం, మిలిషియా కమిటీ ప్రతినిధి జుట్టుపొడియం సభ్యులు అంకిత ఓయం, రీణమాడ్వి, కమల, మాంకీ, కుహురం, బుద్నీ సుక్త, ప్లాటూన్ మెంబర్ కమ్లు కచ్లంతో పాటు ఏరియా కమాండర్ రాంలీ బెర్దాతో పాటు 170 మంది పలు ఎకె 47ఆయుదాలు, ఎస్ఎల్ఆర్, మిషన్ గన్‌లను ఇతర ఆయుదాలను కాంకేర్ అటవి

**ప్రాంతం నుండి బుధవారం రాత్రే మూడు బస్సులలో వచ్చి ప్రభుత్వానికి ఆయుదాలు అప్పగించి లొంగిపోయారు.**

**నక్సలిజంపై పోరులో నేడు ల్యాండ్ మార్క్‌డే.. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా**

దేశంలో విప్లవ పార్టీల ముసుగులో మావోయిస్టు పార్టీ హింసకు తెరలేపడంతో మావోయిజాన్ని కూకటి వేళ్లతో పీకేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024 జనవరిలో ప్రారంభించిన ఆపరేషన్ కగార్ అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ సహకారంతో 22నెలలుగా నక్సల్స్ ఏరివేతలో విజయం సాధించందని కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా గురువారం ప్రకటించారు. చత్తీస్‌ఘడ్‌లో ఒకేరోజు 170 మంది నక్సలైట్లు సరెండర్ కావడం భద్రత బలగాలు నక్సలిజంపై పోరులో లాండ్ మార్క్‌డే అని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అభివర్ణించారు. ఇంత పెద్ద మొత్తంలో అగ్రనేతలతో పాటు సభ్యులు లొంగిపోవడం హర్షనీయమన్నారు.

లొంగిపోతున్న నక్సలైట్లకు వారి పేరుతో ఉన్న రివార్డుతో పాటు వారికి జనజీవన స్రవంతిలో పునారవాసం కల్పిస్తున్నామని ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని, నమ్మకాన్ని అందిస్తున్నామని అమిత్‌షా తేల్చిచెప్పారు. 2024 జనవరి నుండి ఇప్పటి వరకు 2100 మంది నక్సలైట్లు సరెండర్ అయ్యారని, 1785మంది అరెస్టు అయ్యారని, 477మంది ఎదురుకాల్పుల్లో హతమయ్యారని అమిత్‌షా వెల్లడించారు. 2026 మార్చి 31లోపు నక్సలిజం అంతరిస్తుందనడానికి పైన వివరించిన గణంకాలు నిదర్శనమని, నక్సల్స్ రహిత భారత్‌గా దేశ ప్రజలకు అందిస్తామని అమిత్‌షా తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అధికారులను తరిమికొట్టే పరిస్థితి వస్తుంది

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో కార్మికులను వేధింపులకు గురి చేస్తే గుర్తింపు సంఘం ఎఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అధికారులను కార్మికులే తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం హెచ్చరించారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1 సిఎస్‌పిలో జరిగిన ఎఐటియుసి గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. సిఎస్‌పిలో అధికారులు కొంత మంది కార్మికులను, సూపర్ వైజర్లను ఏర్పాటు చేసుకొని వారిని ఇన్ ఫార్మర్లుగా, గూఢాచారులుగా వాడుకుంటూ విధులు నిర్వహిస్తున్న కార్మికులపై ఫోటోలు, వీడియోలు తీసి వారిని మానసికంగా వేధింపులకు గురి చేయడం ఏం విధానమని వారు మండి పడ్డారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థ అని, ప్రైవేటు సంస్థ లాగా వ్యవహరిస్తూ కార్మికులను వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. సింగరేణి రక్షణ కోసం కృషి చేస్తున్న సంఘం



ఎఐటియుసి మాత్రమేనని, సంస్థలో కార్మికులకు అన్యాయం జరిగితే ఎఐటియుసి చూస్తూ ఊరుకోదని వారికి అండగా ఉంటుందని వారన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి డిపార్ట్మెంట్‌ల ఇన్‌చార్జీ సయ్యద్ సోహెల్, నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్, డిపార్ట్మెంట్ నాయకులు బి.సమ్మయ్య, జానీమియా, రాజేశ్వరరావు, సుభాష్, బాబులాల్ తదితరులున్నారు.

## పేద సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో బరిగల స్రవంతి సతీష్, శ్రీరాముల విజయ సత్తయ్యల ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ నిర్మాణం పనులను కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ గాదె సుధాకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో ఇళ్లు లేని నిరుపేదలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా మంజూరు చేయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ గంగాధర్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతిని మహేందర్, మహిళా



నాయకురాలు ఐలవేణి అనసూర్య, పిట్టల మంజూల, ఐలవేణి లక్ష్మి ౹౹, ఐలవేణి రమ, బరిగల గట్టయ్య, సున్నం కనకయ్య తదితరులున్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌కు గురువారం బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ స్కిల్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు సెమి స్కిల్డ్ ఇవ్వాలని, సెమి స్కిల్డ్ లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, స్కిల్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన భూమయ్య, చిగురు లక్ష్మణ్, గొడుగు సమ్మయ్య, గూడెపు వినోద్, సుంకరి సురేష్, సాయి భరత్, భూసారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆదర్శ స్క్రాప్ అసోసియేషన్ అధ్యక్షులు గోదావరిఖని అడ్డగుంటపల్లి నివాసి సయ్యద్ తౌఫిక్ అహ్మద్ తన కుమారుడు సయ్యద్ తల్హా అహ్మద్ జన్మదినం సందర్భంగా నీడ స్వచ్ఛంద సంస్థ దత్తత తీసుకున్న డయాలసిస్ పేషంట్లలో ఐదుగురు పేషెంట్లకి నెల పెన్షన్ రూ.521 చొప్పున గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీడ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు పల్లెర్ల రమేష్‌గౌడ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



## జిఎం హెచ్‌ఆర్‌డికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి జిఎం హెచ్‌ఆర్‌డి టి.వెంకట రాంరెడ్డి ఈ నెల చివరన పదవీ విరమణ పొందనున్న సందర్భంగా ఆర్జీ 2 ఏరియాకు వచ్చిన ఆయనను ఘనంగా సన్మానించారు. ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అధ్యక్షతన ఏరియాలోని వివిధ డిపార్ట్‌మెంట్‌ల ఉన్నతాధికారులు జిఎం హెచ్‌ఆర్‌డి టి.వెంకట రాంరెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. సింగరేణిలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఐఈడి మురళీకృష్ణ, వర్క్‌షాప్ డిజిఎం రాంరెడ్డి తదితరులున్నారు.

## జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా డొంకెన రవికి అదనపు బాధ్యతలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల పెద్దపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన డొంకెన రవికి పెద్దపల్లి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వం ఈ బాధ్యతలను అప్పగించింది. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ఫర్ ఎక్స్‌పెడిటస్ ట్రయల్ అండ్ డిస్పోజల్ ఆఫ్ రేప్ అండ్ ఫోక్సో యాక్ట్ కేసులను పరిష్కరించే విధంగా ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించింది. అదనపు బాధ్యతలు డొంకెన రవికి అప్పగించడం పట్ల హర్షం తెలుపుతూ ఆయనను పలువురు అభినందించారు.

# పెద్దపల్లి వార్త

## 21 నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

### -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఈ నెల 21 నుంచి 31 వరకు పోలీసు అమర వీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా ఓపెన్ హౌస్, పోలీసులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 31 వరకు పబ్లిక్ స్థలాల్లో పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందంతో పాటల కార్యక్రమాలు నిర్వహించడం కమీషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణలో ఘనంగా నివాళులు అర్పిస్తూ స్మృతి పరేడ్, పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

కాల్వశ్రీరాంపూర్– ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కస్తూరిబా బాలిక పాఠశాలలో, మల్యాల గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో గురువారం ప్రభుత్వ డాక్టర్ శ్రీ చందన సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుండె నొప్పి వచ్చి ఒక వ్యక్తి కింద పడిపోతే సిపిఆర్ చేసే విధానంపై విద్యార్థులకు డాక్టర్ శ్రీ చందన చేసి చూపించారు. మీరు కూడా ఒక వ్యక్తి గుండె నొప్పి వచ్చి మీ ముందు పడిపోతే మీరు కూడా ఇలాగే ప్రయత్నిస్తే ఆ వ్యక్తి ప్రాణాలనుంచి కాపాడగలిగే అవకాశం ఉంది. గుండె నొప్పి వచ్చిన వ్యక్తి మెలకువ వచ్చినాక వెంటనే ఆసుపత్రికి తరలిస్తే ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడిన వాళ్ళమవుతామని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా కళ్ళను ఎలా కాపాడుకోవాలి ఎలాంటి ఆహారం తీసుకోవాలి పలు విషయాలపై విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ నీరజ, ప్రిన్సిపాల్ శ్రీదేవి, పోచయ్య, ఏఎన్ఎం లు సరోజన, సుధ, రజిత ఆశాలు భూలక్ష్మి, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ జిఎం హెచ్‌ఆర్‌డికి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ జిఎం హెచ్‌ఆర్‌డి వెంకటరమ రెడ్డిని ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన వివిధ డిపార్ట్‌మెంట్‌ల ఉన్నతాధికారులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, ఏజంట్ ఎల్.రమేష్, ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు శివ నారాయణ, శ్రీ లక్ష్మి రాజు, దినిల్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి, వేణు తదితరులున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల సంతోషం

**పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**గత ప్రభుత్వ హయాంలో దక్కని డబుల్ బెడ్ రూములు**
**సొంతింటి కల నెరవేరిన వైనం**
**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

**చొప్పదండి ప్రభాతవార్త,** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల కుటుంబాలలో సంతోషం వెల్లి విరుస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఐదో వార్డులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కుడుదల రేఖ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్లాబు వేయగా వారు వెల్లి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి మాట్లాడారు గత ప్రభుత్వాలయంలో చొప్పదండి పట్టణంలో, మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్ రూములు కేటాయించలేదని నిరుపేదలను గత ప్రభుత్వం నిరక్ష్యం చేసిందని అన్నారు నేడు రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి రావడంతోనే నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేసిందని అన్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం కాంగ్రెస్ ప్రభుత్వం చుట్టిందని తెలిపారు ఏ ఒక్క పైసా అవినీతి లేకుండా మండలంలో ఇందిరమ్మండ్ల నిర్మాణం కొనసాగడంతో పలువురు ఆనందాన్ని వ్యక్తం



చేస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షపాతి గానే ఉంటుందని అన్నారు నిరుపేదలు ఏండ్ల తరబడి ఇండ్ల కోసం నిరీక్షించారని నేడు వారి సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొట్టే అశోక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ జహంగీర్ కల్లేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు మండలంలో ఇందిరమ్మండ్ల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై.. ఏఐసిసి ప్రజాపాలనలో అభిప్రాయ సేకరణ..

## పరిశీలకుడు మానే శ్రీనివాస్..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కేంద్ర ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే, సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ సూచనల మేరకు సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిపై సమర్థవంతుడైన, ప్రజల్లో నుండి పుట్టుకొచ్చే నాయకుని కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాపాలనలో గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ కార్యక్రమం నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా ఘనంగా ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారయణ, టిపిసిసి ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారయణ, టిపిసిసి పరిశీలకులు మ్యాడ బాలకృష్ణలు హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఏఐసిసి పరిశీలకులు కర్ణాటక రాష్ట్ర హాంగల్ శాసనసభ్యుడు మానే శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకువచ్చిందని, ప్రతి నాయకుడు ప్రజల నుండి ప్రజల కష్టసుఖాల నుండి ప్రజాభిప్రాయం మేరకు పుట్టుకురావాలని సూచించిన ఒరవడిని అమలు చేస్తున్నామన్నారు. గతంలో కంటే ఈ సారి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపికను గ్రామంలోని వార్డు స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నాయకుల అభిప్రాయలను తీసుకుని పారదర్శకంగా ప్రజ ఆమోదం పొందిన అభ్యర్థిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో ఇప్పటికే ఐదు రాష్ట్రాలలో ఈ పారదర్శకమైన ఎంపికను పూర్తి చేయడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులను ఎన్నుకునేందుకు అధిష్టానం నుండి సీల్డ్ కవర్‌లో పేర్లు రావడం కాకుండా ఈ సారి భిన్నంగా ప్రజల నుండే వచ్చిన సూచనల మేరకు పార్టీ జిల్లా

అధ్యక్షుడిని నియామకం చేయడం జరుగుతుందని ఏఐసిసి పరిశీలకులు మానే శ్రీనివాస్ వెల్లడించారు. అనంతరం జిల్లా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు నియోజకవర్గంలోని హుజురాబాద్ (పట్టణం) రూరల్, జమ్మికుంట (పట్టణం) రూరల్, వీణవంక, ఇల్లందకుంట మండలాలతో పాటు చిగురుమామిడి, సైదాపూర్, మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి మండలస్థాయిగా, పట్టణం (అర్బన్) స్థాయిలో గ్రూప్‌లుగా గుర్తించి, ఒక్కొక్క గ్రూప్‌తో గంటకు పైగా వారి వారి అభిప్రాయాలు వారి మనుభావాలను అడిగి తెలుసుకున్నారు. పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, గూడెపు సారంగపాణి, పత్తి కృష్ణారెడ్డి, తిప్పారపు సంపత్‌లు హుజురాబాద్ నుండి దరఖాస్తు చేసుకున్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 33మంది ఈ పదవికి పోటీపడుతున్నట్లు తెలిసింది. హుజురాబాద్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, కొల్గూరి కిరణ్, దొంత రమేష్, దేశిని కోటి, పెద్ది కుమార్, సుంకరి రమేష్, మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, సాయిని రవి, పొనగంటి మల్లయ్య, కసుబోజుల వెంకన్న, సదానందం, తోట స్వప్న, పుష్పలత, పుల్ల రాధ, కె శ్రీనివాస్, సాహెబుహుస్సేన్, సలీం పాషా, పూదరి రేణుక శివకుమార్ సుమారు 1500మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి

*మానకొండూర్, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూరు మండలం నిజాయితీ గూడెం గ్రామంలో నిర్మిస్తున్న ఇంద్రమ్మ ఇండ్ల ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన గడువులో ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేయాలన్నారు. ఇండ్ల నిర్మాణాలలో జాప్యం చేస్తే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అనుమతులను రద్దుచేసి, అర్హులైన మరొకరికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణ బిల్లులు చెల్లింపులో ఎలాంటి జాప్యానికి తావు లేదన్నారు. అనంతరం గ్రామానికి చెందిన సామంతుల శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిరంజీవి, మాజీ సర్పంచ్ మురలీధర్, సాయిరి దేవయ్య , మల్లికార్జున్, కొమురయ్య, కనకం కుమార్, గుజ్జ ప్రభాకర్, బుర్ర చంద్రకర్ తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త

## మీనాక్షిలో ఘనంగా అనస్తీసియా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,



నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అనస్తీసియా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు అనస్థీషియా క్రిటికల్ కేర్ వైద్యులు రవికుమార్ ను ఆర్తో వైద్యులు డాక్టర్ సుధీర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పవన్ కుమార్లు ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఆపరేషన్ సమయంలో అనస్తీసి ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు వీటిని వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ ఎడ్ల కిషోర్ పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గంగాధర,ప్రభాతవార్త:** గంగాధర మండలం మధుర నగర్ లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయానిది చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గురువారం రోజున లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్ అన్నారు.ప్రమాదాల్లో గాయపడి అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన పేద మధ్యతరగతి ప్రజలకు ఈ పథకం భరోసా ఇస్తుందని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 46 లక్షల 63వేల ఆర్థిక సహాయం మంజూరు అయిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లబ్ధిదారులుకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి,సత్తు కనకయ్య, రోమాల రమేష్,కర్ర విద్యాసాగర్ రెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, తోట కరుణాకర్, వేముల భాస్కర్,దోర్నాల శ్రీనివాస్, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ బుచ్చ శంకరయ్య పాల్గొన్నారు

## రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...!

### ఇసుక ట్రాక్టర్ 'ఢీ' వాహనదారుడు మృతి

**నెల్లికుదురు,అక్టొబర్ 16,ప్రభాతవార్త** మండలంలోని ఆకేరువాగు పరివాహక ప్రాంతాలైన ముని గలవీడు, బ్రాహ్మణ కొత్తపల్లి, మేచరాజుపల్లి, మదనతూర్తి,రామన్నగూడెం,ఎర్రబెల్లిగూడెం మీదుగా కనీసం రెవిన్యు, మైనింగ్,ఆటిఓ,పోలీసుశాఖల అడ్డుఅదుపు లేకుండా విచ్చల విడిగా,డ్రైవర్ అర్హత ఉందా లేదా అనే భయం లేకుండా ఇసుక రవాణా జరుగుతుందని అయా గ్రామాల ప్రజలు ఆరోపి స్తు; టన్నారు .అడ్డుఅదుపులేని అతివేగంతో ఇసుక రవాణాతో మునిగ లవీడు నుండి మానుకోట వైపు ఇసుకలోడుతో వెళ్తున్న ట్రాక్టర్,మహబాద్‌నుండి బైక్‌పై నెల్లికుదురు వైపుగా వస్తున్న బైక్‌ను శ్రీరామగిరి,పంతుల తండా శివారు మహబాద్ ప్రధానరోడ్డుపై డీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన దుర్ఘటన గురువారం చోటుచేసుకోగా,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏది ఏమైన అధికారులు ఇప్పటికైన స్పందించి ఇసుకదందాను నియంత్రించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భక్తులకు నిరంతరంగా రాజన్న దర్శనం కొనసాగాలి

**- బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ**

వేములవాడ, ప్రభాతవార్త:



వచ్చే సమ్మక్క-సారలమ్మ, మహాశివరాత్రి జాతర వరకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనం భక్తులకు నిరంతరంగా కొనసాగించి, వారి మనోభావాలను కాపాడాలని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు విజ్ఞప్తి చేశారు. గురువార వేములవాడలోని ఆయన నివాసంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి మాట్లాడారు. రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నామని ప్రకటనలు ఇవ్వడంతో భక్తులు గంధరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఎల్ఈడీ స్క్రీన్‌లో రాజన్న దర్శనాన్ని కల్పిస్తామని, ప్రచార రథంపై దేవుడిని చూపిస్తామని చెబుతున్నారని, ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా అనేది అర్థం కావడం లేదని, భక్తులకైనా స్పష్టత ఇవ్వాలన్నారు. ఆలయాన్ని నమ్ముకొని 5వేలకు పైగా చిరు వ్యాపారస్తులున్నారని, వారి జీవనోపాధి ఏంటని ఒక్కసారైనా ఆలోచించారా అని, ఒక్కొక్క దుకాణ యాజమాని అప్పులు చేసి మరి షాపులకు అద్దెలు కడుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. రాజన్న ఆలయం బందుతో వారిపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్నారు. జాతరలను దృష్టిలో పెట్టుకొని రాజన్న భక్తులకు దర్శనం కల్పించి, మూడు నెలల తర్వాతనే మీరు అభివృద్ధి చేయాలన్నారు. రాజన్న దర్శనం భక్తులకు కల్పించి, వారి మనోభావాలను కాపాడాలన్నారు.

# వేములవాడ వార్త



## రుద్రంగిలో బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహ రావు బాధిత కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్త మీసాల అజయ్ తండ్రి రాజలింగం అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. అలాగే ఎర్రం ఆశన్న, గసికంటి లక్ష్మీనరసయ్య లు సైతం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు దేగావత్ తిరుపతి, దయ్యాల కమలాకర్, గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, మంచె రాజేశం, చెప్యాల గణేష్, తలారి నర్సయ్య, దయ్యాల నారాయణ, ఉప్పులూటి గణేష్, కోడిగంటి శ్యామ్, సింగారపు గంగాధర్, తదితరులు ఉన్నారు.

# గూడు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



గూడు లేని వారు ఆత్మ గౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని బస్ డిపో వద్ద గల 144 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ, ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మాణం చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బస్ డిపో వద్ద 144 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇప్పటికే గతంలో మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయం జరిగిందని పేర్కొన్నారు. వాటి నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే నిర్మాణాలను డిసెంబర్ 15లోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్, ఆర్అండ్ బి డిఈ శాంతయ్య, వరప్రసాద్, ఇతర అధికారులున్నారు.

## షార్ట్ సర్క్యూట్ జరగడం బాధాకరం

వేములవాడ, ప్రభాతవార్త:



ఎస్ఆర్ఆర్ ఇన్ కేబుల్ ఆఫీస్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి పరికరాలు దగ్ధం అవ్వడం బాధాకరమని బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణతో కలిసి గురువారం సందర్శించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అన్ని రకాల వార్తలను ప్రజలకు వద్దకు చేరవేసే గొప్ప పాత్ర కేబుల్ నెట్వర్క్, మీడియా పత్రిక విలేకరులదన్నారు. షార్ట్ సర్క్యూట్‌తో దాదాపు రెండు నుంచి మూడు లక్షల వరకు నష్టం వాటిల్లిందని కేబుల్ వారు తెలియజేశారని అన్నారు. ఈ ఘటనపై సెస్ ఆఫీస్ వారు నివేదిక తీసుకొని గానీ ప్రభుత్వం తరుపున గానీ వీరికి సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

## 19న చందుర్తిలో మండల స్థాయి క్రీడలు

చందుర్తి అక్టోబరు16 : ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో ఎన్ వైకే, మైభారత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పోంచెట్టి రాకేష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న కబడ్డీ,వాలీబాల్, షటిల్, రన్నింగ్, చెస్, జావలిన్ త్రో లాంటి క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల్లో గెలిచిన ప్రతి జట్టుకు ప్రథమ, ద్వితీయ స్థానాలకు బహుమతులను అందజేస్తామన్నారు. యువత క్రీడల్లో రాణించి శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. దేశ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించేది యువకులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడాకారులు మార్త రాజు, గుగ్గిళ్ళ సాగర్, వెంగళ వెంకటేష్, మెడికల్ సుభాష్, మేడిశెట్టి శ్రీహరి, గొల్లపల్లి హరిబాబు, ఎండి ఆసిఫ్, నేరెళ్ల లింబాద్రి, రాజు, పోంచెట్టి నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ విజయ యాత్రలో హిందూ బంధువులందరూ పాల్గొని స్వాగతం పలకాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త:



ఈ నెల 19న శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి వేములవాడకు ధర్మ విజయ యాత్రలో భాగంగా రానున్నారని, హిందూ బంధువులందరూ పాల్గొని స్వాగతం పలికాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ కోరారు. గురువారం బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో నాలుగు పీఠాలను స్థాపించి, వాటిని సంరక్షిస్తున్న శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మ విజయ యాత్రలో భాగంగా శంకరా మఠం అభినవ విద్యా తీర్థ సదనం బ్రహ్మణ నిత్యాన్న స త్రం కుంభాభిషేకానికి వస్తున్న సందర్భంగా హిందూ బంధువులు పాల్గొని అనుగ్రహ భాషణం పొందాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు రేగుల మల్లికార్జున్, కోల కృష్ణ స్వామి, బండ మల్లేశం, రుద్రంగి వెంకటేశం, సంటి మహేష్, బిల్లా కృష్ణ, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, సాయి, కటకం శ్రీనివాస్, అన్నం నర్సయ్య, నామాల శేఖర్, చిక్కుడు మల్లేశం, పిన్నింటి హనుమాన్లు, జవ్వాజి శేఖర్, గుంటి కనకయ్య, మైలారం శ్రీనివాస్, రాజు

## నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఆటస్థలానికి ఏర్పాటు

ప్రభాతవార్త-కొనరావుపేట:



క్రీడలతోవిద్యార్థులకు,యువకులకు శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.అలాంటి క్రీడలు విద్యార్థులుదూరమవుతున్నారు అనే ఆలోచనతో వట్టిమల్ల గ్రామ నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఆటస్థలంలోని చెట్లను,రాళ్ళను జేసీబీ సహాయంతో తీసేసి మట్టి పోసి విద్యార్థులకు ఆట స్థలాన్నిఅందించారు.విద్యార్థుల అవసరాల దృష్టిలోఉంచుకొని ఆటస్థల ఏర్పాటు కృషి చేసిన నవ చైతన్య యూత్ సభ్యులను గ్రామస్థులు,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో నవ చైతన్య యూత్ అధ్యక్షులు గుండ శ్రీకాంత్,గుండ వెంకటేష్, ఒడ్డేపల్లి రాజేందర్, గంగారం సంపత్,గండి నరేష్,వరాల విజయ్, విప్లవత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

చందుర్తి అక్టోబరు : 16 ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసెస్టెంట్ పై 108 అంబులెన్స్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ సిబ్బంది మాట్లాడుతూ శ్వాస ఆగిపోయినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో చేసే ప్రక్రియ సిపిఆర్ అని అంటారని సూచించారు. శ్వాస ఆగిపోయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి రుద్రంగి అంబులెన్స్ సిబ్బంది వెంకటరమణారెడ్డి, గణేష్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు కొరకు 18న జరిగే బంద్‌ను జయప్రదం చేయండి

### బీసీ సంఘాల నాయకుల పిలుపు

మంథని ప్రభాతవార్త:

ఈ నెల 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన 18 జరిగే రాష్ట్రవ్యాప్త బంధు పిలుపు మేరకు గురువారం మంథని పట్టణంలోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో బీసీ జేఏసీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ నాయకుల ఆధ్వర్యంలో సన్నాక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలు కొరకు, చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింప చేయాలని ఈ నెల 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ సందర్భంగా మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు, మంథని పట్టణంలో కూడా బందును జయప్రదం చేయాలని ప్రజలను, స్థానిక వ్యాపారవేత్తలను కోరడం జరుగుతుందన్నారు. అనేక సంవత్సరాలుగా అనేక బీసీ సంఘాలు కొట్లాడుతున్నప్పటికీ నేడు కాంగ్రెస్ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 9 అమలు చేయాలని గవర్నర్ వెంటనే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాలని లేనిపక్షంలో ఇక్కడ జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని కావున గవర్నర్ వెంటనే రాష్ట్రపతికి పంపించి ఆర్టికల్ 9 లో చేర్చి బీసీ బిల్లును ఆమోదింప చేసుకోవడానికి ఇప్పటికైనా బీసీలందరూ రాజకీయాలకతీతంగా ఒక్కటై 18న జరిగేటువంటి రాష్ట్రవ్యాప్త బంధనం జయప్రదం చేస్తే ఖచ్చితంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని కావున ఈ బంద్ ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు బీసీల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ



కార్యక్రమానికి బీసీ జెఏసి నాయకుడు బెజ్జంకి డిగంబర్ అధ్యక్షత వహించగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్ల సమ్మయ్య, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గుండోజు ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు సబ్బని సంతోష్ వీరబోయిన రాజేందర్, సిపిఎం నాయకులు బూడిద గణేష్, గోరెంకల సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంతెన చందు మాదిగ, మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షులు ఆకుల కిరణ్ పటేల్, దళిత హక్కుల పోరాట సమితి నాయకుడు బూడిద తిరుపతి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్, మేరు సంఘం నాయకులు మాడిశెట్టి ప్రతాప్, రాయి వేణుగోపాల్, పద్మశాలి సంఘం నాయకుడు బత్తుల సత్యనారాయణ, సామాజికవేత్త ఇరుగురాల ప్రసాద్, ఐడీసీఎస్ అధ్యక్షుడు వేల్పుల సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు మంతెన లింగన్న లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## కుమారుని జ్ఞాపకార్థం బస్ షెల్టర్ నిర్మాణం

### -తండ్రి ప్రేమను అభినందిస్తున్న ప్రజలు

మంథని ప్రభాతవార్త:




కని పెంచిన కొడుకు మధ్యలోనే దూరం కావడంతో ఆబాధ నుండి తట్టుకోవడానికి కొడుకు జ్ఞాపకార్థం ప్రజా సేవ చేస్తు ప్రజలకు ఉపయోగపడే విధంగా బస్సు షెల్టర్ ను నియమించి అందరికీ ఆదర్శవంతంగా నిలిచాడు ఓ తండ్రి. మంథని పట్టణంలోని పోచమ్మవాడ కు చెందిన పిల్లి సత్తయ్య తన కుమారుడు పిల్లి సాయి కిరణ్ అకాల మరణం చెందగా అతని మరణాన్ని తట్టుకోలేక తండ్రి పిల్లి సత్తయ్య అతని కుమారుని పేరు పైన పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా మంథని నుండి గోదావరిఖని వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో పోచమ్మ వాడ వద్ద దాదాపు రూ. 10 లక్షలతో బస్ షెల్టర్ ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారి పైన ఏర్పాటుచేసిన ఈ బస్ షెల్టర్ వేసవి కాలంలో ప్రయాణికులకు, ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. కాగా కుమారుని జ్ఞాపకాలతో బస్ షెల్టర్ నిర్మించిన సత్తయ్య ను పలువురు అభినందిస్తున్నారు.

# సౌభాగ్య డిపాజిట్ పథకంతో మహిళలకు మరింత మేలు

### కేడీసీసీ మేనేజర్ ఉదయశ్రీ

మంథని ప్రభాతవార్త:

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న సౌభాగ్యలక్ష్మీ ప్రత్యేక డిపాజిట్ పథకంతో మహిళల ఇంటికి సౌభాగ్యం చేకూరుతుందని మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. డిపాజిట్ సేకరణలో భాగంగా గురువారం మంథని పట్టణంలోని పలు వీధుల్లో సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ డిపాజిట్ల పై ప్రచారం చేస్తూ డిపాజిట్ల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ సహకార బ్యాంకులో సాధారణ పౌరులకు 8శాతం వడ్డీ రేటు, సీనియర్ సిటిజెన్లు, మహిళలకు 8.5శాతం వడ్డీ రేటు కల్పిస్తున్నామని తెలిపారు. పరిమిత కాలం ఉండే ఈ సదా అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



బ్యాంకు డీఈ సందేబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంకు సిబ్బంది అమరేందర్, మహేందర్, మహేశ్వరి, సాయి, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, సంగినవేని నరేష్, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, రాగం అశోక్, మోత్కూరి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## వరిలో ఆకు ఎండు తెగులు నివారణకు సూచనలు పాటించాలి

### -మండల వ్యవసాయాధికారి అనూష

ముత్తారం, ప్రభాతవార్త:



వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు రైతులు సూచనలు పాటించాలని మండల వ్యవసాయాధికారి అనూష అన్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, సీతంపేట గ్రామాలలో వరి పంట పొలాలను మండల వ్యవసాయాధికారి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గుర్తించారు. వరిలో మొక్క యొక్క పైభాగం నుంచి ఎండిన వరి గడ్డి మాదిరిగా కనిపిస్తుందని తెలిపారు. దీని నివారణకు ప్లాంటమైసిన్ లేదా స్ట్రెప్టోమిసిన్‌ను పిచికారి చేయాలని సూచించారు. పంట తెగులు ఆశించిన పొలంలో నీటిని తాత్కాలికంగా నిలిపివేసి ఎటువంటి నత్రజని సంబంధిత ఎరువులు వేయకూడదన్నారు. అదేవిధంగా కంకి నల్లి కూడా గుర్తించినట్లు తెలిపారు. దీని నివారణకు స్పైరోమెసిఫెన్ 1మి.లీ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వేల్పుల శ్రీశైలం, పిట్టల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి వైద్య శిబిరానికి విశేష స్పందన

### -200 మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

### -వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్ఓ

ముత్తారం, ప్రభాతవార్త:





చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మహిళలకు గురువారం నిర్వహించిన ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 30 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 200 మంది మహిళలకు గర్భకోశ, గర్భాశయ వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఆరోగ్య వైద్య శిబిరాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిఎంఅండ్‌హెచ్ఓ వాణిశ్రీ, మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సందర్శించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆరోగ్య వికాస్ తరంగిణి రాష్ట్ర సమన్వయకర్త మాధవి, సెంట్రల్ వికాస్ తరంగిణి కోశాధికారి బోల్నేని అశోక్ రావు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విజేతలకు సర్టిఫికెట్లు అందజేత

రామగిరి ప్రభాతవార్త:



స్మార్ట్ ఇండియా హాకథాన్ 2005లో భాగంగా గత నెలలో జేఎన్టీయూహెచ్ మంథని కళాశాలలో ఇంటర్నేషనల్ హ్యాకథాన్ నిర్వహించారు. ఇట్టి హ్యాకథన్ లో కళాశాలకు చెందిన 23 టీంల విద్యార్థులు తమ నూతన ఆలోచనలతో పాటు ఆవిష్కరణలను సంబంధిత పోర్టల్ లో సమర్పించడం జరిగింది. ఈ మేరకు షార్ట్ లిస్టు చేయగా 20 టీంలు రెండవ స్థాయికి ఎంపికైనారు. ఎంపికైన 20 టీంలు విద్యార్థులు తమ నూతన ఆలోచనలను పోర్టల్లో సమర్పిస్తారు. 20 టీంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ సర్టిఫికెట్లు అందజేశారు. మొదటి స్థానాన్ని సురక్ష ప్రాజెక్టు, సైన్స్ విజన్ కు ద్వితీయ స్థానం, టెక్స్ ఫైర్ కు మూడవ స్థానం దక్కిందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నూతన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ప్రిన్సిపాల్ సూచించారు. మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ తో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అజ్మీర నరహరి, విభాగాల ఇన్చార్జిలు కే శ్రీనివాస్ రామ్, నవ్య, స్నేహ ,శివరామకృష్ణ ,రవికాంత్ పరిపాలన అధికారి సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బీసీ బంద్ ను విజవంతం చేయాలని సాధికారత సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల రాజ శేఖర్ గౌడ్ గురువారం పిలుపునిచ్చారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు అయ్యేంత వరకు పోరాడాలని సూచించారు.మండలములోని అన్ని గ్రామాల బీసీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని,సత్తా చాటాలని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

## డి ఆర్ డి ఓ రఘువరన్

పెగడపల్లి, ప్రభాతవార్త :
ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని డి ఆర్ డి ఓ రఘువరన్ పేర్కొన్నారు. మండలంలోని ఐకెపి కార్యాలయంలో గురువారం పెగడపల్లి, మల్యాల, గొల్లపెల్లి మండలాల ఐకెపి సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రఘువరన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉండాల్సిన మౌలిక భౌతిక అవసరాలు అన్ని ప్రారంభానికి ముందే ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ల సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే మద్దతు ధర అందేలా చూడాలని, సకాలంలో చెల్లింపులు జరగాలి అంటే తూకం వేసిన తరువాత 48 గంటలలో రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలన్నారు. ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ,అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత , డిపిఎం నారాయణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు రూపకల , ఏపీఎంలు అంబాల రవి వర్మ, దేవరాజం , త్రివేణి, సీసీలు తిరుపతి, శశి కుమార్, స్వామి, గొల్లపల్లి మండలాల సిసిలు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.






## పశువులకు గాలికుంటు టీకాలు

ప్రభాతవార్త, పెగడపల్లి:



మండలంలోని ఏడు మోటలపల్లి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు టీకాలు పశు వైద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పశువులన్నిటికీ గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, డాక్టర్ హేమలత, వెటర్నరీ అసిస్టెంట్ మతీన్, ఓఎస్ వినీత్, గోపాలమిత్రులు జానీపాషా, శంకరయ్య, తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం బలోపేతానికి పటిష్ట చర్యలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




బిసి సంఘం బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని బిసి సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆదేశాల మేరకు నూతన నియామకాలు చేపట్టామని అన్నారు. బిసిల సత్తా చాటేందుకు ఐక్యంగా ముందుకు సాగుదామని ప్రతిన బూనారు. సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి కొమురయ్య యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులుగా గోవిందుల ఎల్ల స్వామి, ఎలిగేడు మండల అధ్యక్షులుగా బింగి రాజు, మండల యూత్ అధ్యక్షునిగా మొలుగూరి పరశురామ్ గౌడ్, జూలపల్లి మండల జనరల్ సెక్రటరీగా అమిటిశెట్టి శ్రీనివాస్, కనగర్తి గ్రామ అధ్యక్షులు పారిపెల్లి తిరుపతి, నాగులపల్లి గ్రామ అధ్యక్షులు కందుకూరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు అమీరిశెట్టి రాజారెడ్డిలని నియమించారు. బిసిల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని, బిసిల హక్కులకై పోరాడుతామని నూతనంగా నియామకమైన వారు తెలిపారు.

## మేమెంతో మాకంత కాదు.. ఎవరెంతో వారికంత

ఓదెల ప్రభాతవార్త:




మెమెంతో మాకంత కాదు, ఎవరేంతో వారికంత అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ ఐక్య కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు కూరపాటి సత్య ప్రకాశ్ రావు డిమాండ్ చేశారు గురువారం ఓదెల మండలంలోని జడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భోజనం విరామ సమయం లో 18 శనివారం రోజున బీసీ జేఏసీ నిర్వహించే తెలంగాణా బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు 42 శాతం రిజర్వేషన్లను రాజకీయ, విద్యా, ఉద్యోగాలలో కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, భాస్కర్, కృష్ణమూర్తి,రాజమోళి, కనకయ్య, రమేష్ తదితులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో సామూహిక శ్రీమంతం,అక్షరాభ్యాసం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో గురువారం అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక శ్రీమంతం,పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ వీరలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ, గర్భిణీ బాలింతలు, పిల్లలు సమతుల్య ఆహారం తీసుకోవాలని ,తక్కువ ఖర్చుతో,ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. తాజా ఆకుకూరలు కూరగాయలు పండ్లు మొలకెత్తిన గింజలు చిరుధాన్యాలు ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. శ్రీమంతాలు ,అక్షరాభ్యాసం , అన్నప్రాసన, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి , ఈఓ పవిత్ర, సూపర్వైజర్స్ జానకి, జ్యోతి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తాం

### జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని , ఆలాగే వ్యవసాయ సర్వీ సుల మంజూరు యుద్ధ ప్రాతిపదికన రిలీజ్ చేస్తు న్నామని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇం జనీర్ బి. సుదర్శనం అన్నారు. గురువారం విద్యు త్ సౌధ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో 2023 సంవత్సరంలో 1913 రిలీజ్ చేయగా 2024 సంవత్సరంలో 2426 సర్వీసులను రిలీజ్ చేశామని, 2025 ( అక్టోబర్ 16 వరకు ) 1552 తెలిపారు. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే 2024 సంవత్సరంలో దాదాపు 513 వ్యవసాయ సర్వీసుల రిలీజ్ పెరిగాయని తెలిపారు. 2023 నుండి 2024 సంవత్సరం వరకు 27 శాతంపెరగడం గమనార్హం అన్నారు . పోల్ లు , లైన్లు లేనటువంటి ఒక నెలలో సర్వీస్ రిలీజ్ చేస్తున్నామని వివరించారు .



## భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తొందరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం లో ఉన్న రికార్డులను పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను పరిశీలించి తొందరగా పూర్తి చేయాలని తాహసిల్దార్ మజీద్ ను ఆదేశించారు. విద్యార్థులు ఇతరులకు చెందిన మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. వెంట ఆర్డిఓ మధుసూదన్ , తాహసిల్దార్ ఎండి మజీద్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## 238.40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
హుజురాబాద్ పట్టణంలో కరీంనగర్ విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించి, పట్టణ శివారులోని బాలాజీ ట్రేడర్స్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 238.40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ సిఐ అనిల్, ఎస్ఐ వరుణ్ ప్రసాద్ లు అక్రమంగా హుజురాబాద్ లో పిడిఎస్ బియ్యం నిల్వ ఉందన్న సమాచారం మేరకు బాలాజీ ట్రేడర్స్ లో పరిశీలించగా 238.40 క్వింటాల పిడిఎస్ బియ్యం కనుగొన్నారు. ట్రేడర్స్ యజమాని వేముల మనోహర్ ను ప్రశ్నించగా వరంగల్, హన్మకొండ, ఇతర ప్రాంతాలలో తాను పిడిఎస్ ని కొనుగోలు చేసి పక్క రాష్ట్రాలకు పంపుతున్నట్లు అంగీకరించారు. పట్టుకున్న పిడిఎస్ బియ్యాన్ని హుజురాబాద్ ఎమ్ఎల్ఎస్ పాయింటు లో భద్రపరిచారు. ఈ దాడుల్లో వారి వెంట హుజురాబాద్ సివిల్ సప్లై డిటి వసంత రావు, ఇల్లందుల వినోద్ లు ఉన్నారు.

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ

గొల్లపల్లి, ప్రభాతవార్త :
గొల్లపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను గురువారం డీఈవో రాము ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, వంట గదిని పరిశీలించారు అనంతరం రికార్డులను పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడారు ఉపాధ్యాయినిల హాజరు, పాఠ్య ప్రణాళికల దినచర్య, తరగతి గది బోధన, రికార్డులను పరిశీలించారు. తరగతి గదిలో ప్రత్యక్షంగా విద్యార్థులచే మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి సౌకర్యాలు, బోధన సిబ్బందిని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారికి సూచించారు .వెంజిల్లా కేజీబీవీ ఆర్డినేటర్ సి హెచ్ సత్యనారాయణ, ఎం ఇ వో చెరుకు రాజన్న,కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# కొనుగోళ్ల.. జాడేది..!



◆కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలింపు

◆త్వరగా కేంద్రాలు ప్రారంభించాలని వేడుకుంటున్న రైతులు

◆దిగుబడుల లేక దిగాలుతో రైతు

◆జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపలాంటున్న రైతులు

కోనరావుపేట రూరల్, అక్టోబర్ 16:



అరుగాలం శ్రమించి పండించిన వరి పంటను అమ్ముకునేందుకు రైతులకు కష్టాలు తప్పడం లేదు. వరి కోతలు ముమ్మరంగా సాగుతుండడం తో ధాన్యం ను వరి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ఇప్పటి కే వర్షాలు అధికంగా కురియడం వల్ల దిగుబడులు రాక రైతులు దిగాలు పడుతున్నారు.మండల వ్యాప్తం గా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం ను రైతులు కేంద్రాలకు తరలించారు. కానీ కేంద్రాల్లో రోజుల తరబడి రైతులు పాడిగాపులు పడుతున్నారు. మరో పక్క వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం తో రైతుల్లో ఆందోళన నెలకొంది. జిల్లా వ్యాప్తంగా వరి పంట 1.84 లక్షల ఎకరాలల్లో సాగు చేయగా, మండలంలో దాదాపుగా 18వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో 4.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. అయితే కోతలు ప్రారంభమైన్నప్పటి కొన్ని మండలాల్లో కేంద్రాలు ప్రారంభించినప్పటికి, మండలం లో ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన పడుతున్నారు. ఈ సీజన్ లో 231 ధాన్యం కేంద్రాల ఏర్పాటుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. అందులో ఐకేపీ కేంద్రాలు 144,సింగిల్ విండో కేంద్రాలు 79,డీసిఎం ఎస్ 1,మెప్మా కేంద్రాలు 7లు ఉన్నాయి.ఇప్పటి వరకు మండలంలో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిక పోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొన్నది. ఇదే అవకాశం గా భావిస్తున్న కొందరు ప్రైవేట్ వ్యాపారులు రైతుల వద్దకెళ్లితక్కువ ధరలకు దాన్యం కొనుగోలు చేస్తున్నారు. పంట చేతికొచ్చే దశలో చెడగొట్టు వానలు పడుతున్నాయంటూ రైతులు దిగాలు చెందుతున్నారు.కేంద్రాల్లో నిల్వ చేసిన దాన్యం అకాల వర్షానికి తడిసి పోతదానే రైతు లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సత్వరమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు.

# అధికారులు ప్రభుత్వం నిబంధన ప్రకారం పని చేయాలి

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ నిబంధన ప్రకారం పనులు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారరూ మీ అలసత్వం నిరక్ష ్యం కారణంగా తెలంగాణ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అధికారుల తీరుపై మండి పడ్డారు. జగిత్యాల పట్టణంలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా వార్డు సభలు నిర్వహించి, కొందరికి మాత్రమే ఇండ్లను కేటాయించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జీవన్ రెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారుఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా వార్డు సభలను ఎలా నిర్వహిస్తారని అధికారులను ప్రశ్నించారు.ఎంపిక చేసిన అర్హులతో పాటు అనర్హులుగా గుర్తించబడిన వారి వివరాలతో లిస్టు ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. నిబంధనల మేరకు వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ



సమయంలో స్థలాలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెవెన్యూ, హౌసింగ్ శాఖల నుంచి నివేదిక తెప్పించుకొని అర్హులను గుర్తించాలని, పట్టణంలోని అన్ని వార్డుల్లో మళ్లీ వార్డు సభలను నిర్వహించి, అర్హులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం కమిషనర్ కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్త మోహన్ దుర్గయ్య , విజయలక్ష్మి పుప్పాల అశోక్ స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్‌కు ధీటుగా పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రి కార్పొరేట్‌కు ధీటుగా వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో వాడే బెడ్ షీట్‌ల వినియోగాన్ని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో వైద్యశాఖ అధికారులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చున్నారు. 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. సెప్టెంబర్ మాసంలో 250 మంది గర్భిణులకు ప్రసూతి సేవలు అందించడం జరిగిందని, అలాగే గతంలో కంటే ఆసుపత్రిలో 26,730 ఓపి సేవలు అందించారని, 123 మంది గర్భిణి స్త్రీలకు టిఫా అనే స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేశారని తెలిపారు. గత మాసంలో 316 మందికి ఆరోగ్య శ్రీ సేవలు అందించి వారందరికి ప్రైవేటుకు ధీటుగా వైద్యసేవలు అందించామని అన్నారు. పెద్దపల్లిలో అందించే సేవలను ఉపయోగించుకోవడం ద్వారా పెద్దపల్లి ప్రాంతంలోని సాధారణ ప్రజలకు సమిష్టిగా నెలకు సుమారు 7,04,10,000 రూపాయలు ఆదా చేయడం జరుగుతుందని తెలిపారు. నవజాత శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తామని, అలాగే 20 కోట్ల ఎక్విప్మెంట్ ఆర్డర్ పెడుతున్నామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ వైద్యుల సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.శ్రీధర్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కొత్తగా నిర్మాణం అవుతున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.శ్రీధర్, నాయకులు భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సుధమల్ల అమ్రేష్, అమిరిశెట్టి సతీష్, బొంకురి అవినాష్, దొడ్డుపల్లి జగదీష్ తదితరులున్నారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని సౌకర్యాలు

**-కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్ -పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను గురువారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదర్శ పాఠశాలలో చదివే విద్యార్థులకు నిబంధన ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను వినియోగించుకుంటూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని సూచించారు. డైనింగ్ హాల్ పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. అనంతరం ముత్తారం మండలంలో ఆరోగ్య మహిళా వికాస్ కింద ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మహిళ వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వైద్య శిబిరంలో మహిళలకు క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయో పరిశీలించి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపిడిఓ సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆసుపత్రులలో ఒకటిగా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి

**-అత్యుత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేక అభినందనలు**

**-వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆస్పత్రులలో ఒకటిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రదర్శన నిలుస్తుందని, ఇదే స్ఫూర్తి భవిష్యత్తులను కొనసాగించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ సూచించారు. జిల్లా ఆస్పత్రిలో వైద్యులంతా సకాలంలో విధులకు హాజరవుతూ ఔట్ పేషెంట్ సేవలలో పాల్గొనాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. గురువారం వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి సిబ్బందిని వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆసాంతం పరిశీలించి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా పెరిగినందున మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులు సిబ్బందిని కమిషనర్ ప్రశంసించారు. నూతన ఆస్పత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్కు వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.